

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 5 | ఆగస్టు | 2025 | పేజీలు : 19


## కొర్కిశాల కస్తూర్బా గాంధీలో

# ఫుడ్ పాయిజన్

- 30 మంది బాలికలకు అస్వస్థత
- మెరుగైన వైద్యం కోసం చిట్యాల ఆస్పత్రికి తరలింపు
- చికిత్స పొందుతున్న బాలికలకు ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



భూపాలపల్లి, చిట్యాల, ఆగస్టు 4 మేజర్ న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యంలో సోమవారం ఫుడ్ పాయిజన్ తో 31 మంది విద్యార్థి నిలు అస్వస్థకు గురైనారు. ఫుడ్ పాయిజన్ వలనే అస్వస్థకు గురై, వాంతులు విరోచనాలతో ఇబ్బందు లకు గురైనట్లు విద్యార్థులు తెలిపారు. భోజనం బాగుంటలేదని వసతి గృహంలోని వంట మనుషులకు ఎన్ని

మిగతా 6లో..



## కన్నెపల్లి లక్ష్మీ పంపుహౌస్ మోటార్లను

# వెంటనే ఆన్ చేయాలి

- కన్నెపల్లి పంప్ హౌస్ ను సందర్శించిన బిఆర్ఎస్ నేతలు
- కన్నెపల్లి పంప్ హౌస్ గేటు వద్ద పోలీసులకు బిఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం
- సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు

కాళేశ్వరం ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగ మైన కన్నెపల్లి పంప్ హౌస్ ను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆధ్వర్యంలో సోమవారం బిఆర్ఎస్ మాజీ మంత్రు లు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్ బిఆర్ఎస్ పార్టీ నేతలు కన్నెపల్లి పంప్ హౌస్ ని సందర్శించి వెంటనే మోటార్లను ఆన్ చేయాల ని సీఎంకు వ్యతిరేక నినాదాలు చేశారు. దీంతో కన్నెపల్లి పంప్ హౌస్ గేట్ వద్ద పోలీసులకు బీఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వాదం నెలకొంది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కన్నెపల్లి పంప్ హౌస్ లను ఆన్ చేయడం ద్వారా ఉన్న రిజర్వాయర్లు, చెరువులను నింపి రైతుల పొలాలకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోదావరిలో దాదాపుగా లక్ష 41 వేల క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోతు న్నప్పటికీ కూడా పంపులు ఆన్ చేయడం లేదన్నారు. ఒక దిక్కు పొలాల్లో నాట్లు వేస్తున్న రైతులు నీటి కోసం ఎదురుచూస్తున్నారని వర్షాలు కూడా పడడం లేదని తెలిపారు. నీళ్లు లేక పొలాలు ఎండబెట్టుకునే పరిస్థితి వస్తుందని రైతులు భయాందోళనగా ఉన్నారని పేర్కొన్నా రు. ప్రభుత్వానికి బాధ్యత లేకుండా కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు నెపంతో కెసిఆర్ ను గత ప్రభుత్వాన్ని బధనం చేయాలనే నెపం తోని కన్నెపల్లి

మిగతా 2లో..



## ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు

# అధికారులు సమాయత్తం కావాలి

రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్


- వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ లతో కలసి గ్రేటర్ వరంగల్ లో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులతో స్పెషల్ సీఎస్ సమీక్ష
- అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో గ్రేటర్ నగరంలోని ప్రధాన నాలలను పరిశీలించిన స్పెషల్ సీఎస్

2లో

## 14 నెలల పాప అదృశ్యం

గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు అనుమానం





## విపత్తు నిర్వహణ స్పెషల్ సి ఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బల్దియా కమిషనర్

### మాన్ సూన్ అప్రమత్తత చర్య ల నేపథ్యం లో నగర పర్యటన

వరంగల్ టౌన్, ఆగస్టు 04 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ను హన్మకొండ లోని ఎన్ ఐ టి అతిథి గృహంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం మర్యాద పూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. మాన్ సూన్ అప్రమత్తత చర్య ల నేపథ్యం లో నగరం లో చేపడుతున్న చర్యలను పరిశీలించడానికి నగరానికి చేరుకున్న విపత్తు నిర్వహణ స్పెషల్ సి ఎస్ ను కమిషనర్ కలిశారు.

## 14 నెలల పాప అదృశ్యం

వరంగల్, ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ బస్ స్టాండ్ లో 14 నెలల బీహార్ కు చెందిన చిన్న పాప సిరీస్టి తన తండ్రి ప్రక్కన పడుకొని ఉండగా పాప కనిపించలేదు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్టుగా అనుమానం ఉందని తెలిపారు. పాప గుండ్రని మొఖము, నీలం రంగు కలిగిన ఫ్రాక్ ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. ఎవరి ఇంటిలోనైనా, ఎవరివద్దనైనా కనిపించినచో పాప ఆచూకీ ఇన్స్పెక్టర్ ఇంతజార్ గంజ్ పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్లు8712685118, 8712685007, 8712685096, 8712685096 లకు సమా చారం అందించాలని తెలిపారు.

# కన్నెపల్లి లక్ష్మీ పంపుహౌస్ మోటార్లను వెంటనే ఆన్ చేయాలి

మొదటి పేజీ తరువాయి..

పంపులను ఆన్ చేయడం లేదని తెలిపారు. మేడిగడ్డ లోని ఒక పిల్లర్ కుంగితే కన్నెపల్లి పంప్ హౌస్ పంపుల ఆన్ చేసి అన్నారం సుద్దిల్లకు నీరు ఎత్తి పోయడానికి ఏమి ఇబ్బంది అని ప్రశ్నించారు. మేడారం నుండి రిజర్వాయర్లు నింపడానికి ఏమి ఇబ్బంది అని అడుగుతున్నాం, కెసిఆర్ ప్రభుత్వంలో ఏడు ఎనిమిది సంవత్సరాల పాటు ఒక్క ఎకరం కూడా ఎండకుండా, రాష్ట్రంలో నీళ్ల కరువు రాకుండా కరెంటు, సాగునీళ్ల, త్రాగునీరు, పరిశ్రమలకు కావలసినటువంటి నీళ్ల ఎక్కడ అంటే అక్కడ



నీళ్ళని చూసినం ఎన్నడు చూడని నీళ్ళని చూపించిన ఘనత కెసిఆర్ ఏ దక్కుతుందన్నారు. దానిని కనుమరుగు చేయడానికి కుట్రలో భాగంగా కన్నెపల్లి పంప్ హౌస్ ని స్టార్ట్ చేయడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా పంపులు స్టార్ట్ చేసి, లిఫ్ట్ చేసి రిజర్వాయర్లను చెరువులను పది రోజుల్లో నింపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కెసిఆర్ నాయకత్వంలో రైతు ఉద్యమం కింద రూపు దాల్చుకుంటదని హెచ్చరించారు. రాష్ట్రం నలుమూలల రైతులతో కలిసి రైతు ఉద్యమానికి దారితీస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం ఆలోచించుకోవాలని, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ముఖ్యమంత్రి అయిన సంబంధిత అధికారులైన వెంటనే పంపులు స్టార్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, ఎమ్మెల్యే లు పాడి కౌశిక్




రెడ్డి , కల్వకుంట్ల సంజయ్ ,మాజీ ఎమ్మెల్యే లు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు , కోరుకంటి చందర్ , దాసరి మనోహర్ రెడ్డి , రసమయి బాలకిషన్ , వోడితల సతీష్ బాబు , సుంకే రవి శంకర్ ,మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ లు జక్కు శ్రీహర్షిణి రాకేష్ , దావ వసంత సురేష్ , వేములవాడ నియోజకవర్గ భీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చెలిమెడ లక్ష్మీ నరసింహ రావు మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు సమాయత్తం కావాలి



వరంగల్, ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా సమాయాత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో అరవింద్ కుమార్ వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలసి గ్రేటర్ వరంగల్ నగరంలో వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అరవింద్ కుమార్ అధికారులను హెచ్చరించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. నగరంలోని ప్రధాన నాలల స్థితిగతులు, పూడికతీత పై సమీక్షిస్తూ వరద నీరు నిలువకుండా నాలాల్లోకి పంపేలా ముందస్తుగా పనులు చేయాలన్నారు. బయటి నుంచి వచ్చే వరద నీటిని దారి మళ్లించేలా చూడాలని తెలిపారు. జిల్లాలో బల్దియా ఆధ్వర్యంలో నిర్వహించబడే డిఆర్ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయిలో 6 ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ బృందాలను వినియోగించుకోవాలని అన్నారు. దీంతో పాటుగా ఆపద మిత్ర వాలంటీర్ల సేవలు కూడా ఉపయోగించుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా, సైరన్ ద్వారా నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని తెలిపారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు.గ్రేటర్ వరంగల్ లోని 66 డివిజన్ల కార్పొరేటర్లు, ఆధికారులతో వాట్స్ అప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలే నేపథ్యంలో ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొన్నచో సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించు కోవచ్చునని అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వర్షాకాలంలో తక్షణ చర్యలకు అవసరమైన సిబ్బంది, వాహనాలు, డ్రైనేజీ పరికరాలు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుగానే సమర్ధవంతమైన ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. సత్వర సహాయార్ధం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో డి.ఆర్ ఎఫ్ బృందాలతో పాటు ఆపద మిత్ర వాలంటీర్ల సేవలు వినియోగించు కోనున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో తాగునీటి కలిషితం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకునున్నట్లు, అన్ని చెరువుల ఎఫ్ టి ఎల్ మ్యాప్పింగ్ చేస్తున్నట్లు తెలిపారు. డిఆర్ ఎఫ్ సిబ్బందితో పాటు అసిస్టెంట్ ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్, కార్మికులతో ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందన్నారు. బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి≠ మాట్లాడుతూ కార్పొరేషన్ కు చెందిన సమాచారాన్ని అందజేయడానికి నగర వ్యాప్తం గా 5 ప్రాంతాల్లో వేరియబుల్ మెసేజ్ డిస్ప్లే బోర్డ్ సమాచారాన్ని ప్రదర్శిస్తూ ప్రజలకు అప్రమత్తం చేయడం జరుగుతున్నదని, బల్దియా ప్రధాన కార్యాలయం లో టోల్ ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1980 ఫోన్ నెం :9701999645, వాట్స్ అప్ నెం: 9701999676



ద్వారావర్షానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే సహాయం అందించనున్నట్లు తెలిపారు. ప్రజల కు పబ్లిక్ అనౌన్స్ మెంట్ ద్వారా కూడా సమాచారం అందిస్తూ ఐ సి సి సి ద్వారా ఎప్పటికపుడు వర్షపాత తీవ్రత ను గుర్తిస్తూ క్షేత్ర స్థాయి లో ఉండే అధికారులకు సమాచారం అందజేసి పరిష్కరించేలా చూస్తున్నట్లు తెలిపారు. 100 కార్యాచరణ లో భాగం గా సి డి ఏం ఏ సూచించినట్లు డ్రైన్ లకు మెష్ లు ఏర్పాటు చేస్తూ లోతట్టు ప్రాంతాల్లో ఎప్పటికపుడు డీ వాటరింగ్ , శానిటేషన్ కు సంబంధించి డ్రైన్ లలో ఎప్పటికపుడు చెత్త తొలగింపు ప్రక్రియ భారీ వర్షాలు కురిసే క్రమం లో ప్రజలను సురక్షితం గా పునరావాస కేంద్రాలకు తరలించి వారికి బెడ్ షీట్లు ఆహారం అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. శిథిల భవనాలకు నోటీసులు జారీ, వారిని తక్షణమే ఖాళీ చేయించడం జరుగుతున్నదని అన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి నయీమ్ నగర్ నాలా,, రాజాజీ నగర్ కల్వర్టు, ప్రెసిడెంట్ పాఠశాల నుండి నయీమ్ నగర్ వరకు రిటర్నింగ్ నిర్మించిన రిటైనింగ్ వాల్, జవహర్ నగర్, సమ్మయ్య నగర్, భద్రకాళి చెరువు ఎఫ్ టి ఎల్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు రవిందర్, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్, డిఆర్ ఎఫ్, టౌన్ ప్లానింగ్, స్మార్ట్ సిటీ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోదకాలు నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి



## కోటగుళ్లలో ఘనంగా శ్రావణ సోమవారం పూజలు

### ఆలయంలో భక్తుల కోలాహలం

### స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ



గణపురం ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య : శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.



## నూలిపురుగు దినోత్సవం విజయవంతం చేయాలి

### పిసి, పిఎన్డిటి, లపై సమీక్ష సమావేశం

### ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు4,మేజర్ న్యూస్ (సూర్య): బోదకాలు నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సంబంధిత సిబ్బందితో కలిసి ఆయన బోదకాలు నివారణ చర్యలు, జాతీయ నులిపురుగు దినోత్సవం పంపిణీ, పిసి, పిఎన్డిటి యాక్ట్ లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ, బోదకాలు నివారణ కార్యక్రమం పై, ఈనెల 10 నుండి 25 వరకు ప్రత్యేక కార్యచరణ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు, జిల్లాలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బయ్యారం, గార్ల, ముల్కనూర్, కోమట్ల గూడెం, గంగారం, కొత్తగూడ, మండలను ఎంపిక చేసి ప్రత్యేకంగా జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకోసం, ప్రోగ్రాం అధికారులు, జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, సన్నాహక సమావేశాలు నిర్వహించి రెండు కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు, ప్రత్యేకంగా అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్ లలో కార్యచరణ నిర్వహించాలని ఆ తేదీలలో జరుగుతున్న కార్యక్రమాలను వారి పర్యటనలో ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు.బోదకాలు నివారణ చర్యలు, నూలు పురుగు పంపిణీ కార్యక్రమం తగిన జాగ్రత్తలు వహిస్తూ ప్రభుత్వ సూచించిన ప్రకారం పంపిణీ చేయాలని ఆయన సూచించారు.ముందస్తుగా పంపిణీ చేయు గ్రామాలు, వార్డులలో విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలందరికీ సమాచారం అందించాలని, టామ్ టామ్ నిర్వహించాలని, ప్రత్యేక కళాజాత బృందాలతో విస్తృత ప్రచారం గావించి చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్యశాఖ సిబ్బందిని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, స్త్రీ సంక్షేమ శాఖ, అన్ని సంబంధిత శాఖలు భాగస్వాములు అవుతూ ఏఎన్ఎం, అంగన్వాడి కార్యకర్త, ఆశ, ఆర్ బి ఎస్ కే సిబ్బంది ద్వారా కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన సూచించారు. జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులలో అక్రమ లింగ నిర్ధారణ, పరీక్షలు స్కానింగ్లు చేయకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, సూచించారు.ప్రభుత్వ సూచనల ప్రకారం ఆసుపత్రుల నిర్వహణ జరపాలని అందుకు క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.




# సకాలంలో ఇందిరమ్మ ఇళ్ళను పూర్తి చేయాలి

### ఇసుక అధిక ధరకు అమ్మితే చట్టపరమైన చర్యలు

### దశలవారీగా ఇందిరమ్మ ఇళ్ళ బిల్లులు అందిస్తాం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### కొమ్మాల,విశ్వనాథపురం, మరియాపురం,శాయంపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



గీసుగొండ ఆగస్ట్ 04 మేజర్ న్యూస్ (సూర్య): లబ్ధిదారులు సకాలంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని,ఆలస్యం చేస్తే రద్దు చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు.సోమవారం మండలంలోని కొమ్మాల, విశ్వనాథపురం, మరియాపురం, శాయంపేట గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల తీరును అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా అన్ని విధాలుగా అధికారులు సహకరించాలన్నారు.ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అత్యధిక ధరలకు ఇసుక సరఫరా చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు.ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా



మంజూరు చేస్తామని అన్నారు.ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశలవారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.

# అధికారులు సమయపాలన పాటించాలి



## ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి టౌన్ ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల .నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని సబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 90 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్ అశోక్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 65 ఫిర్యాదులు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 4 (మేజర్ న్యూస్): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గృహ నిర్మాణ శాఖకు 15, ఉపాధి కల్పనకు 7, పెన్షన్ 9, ఇతర శాఖలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు జవాబు దారితనంతో వ్యవహరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య: అధికారులు సమయపాలన పాటించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు జవాబు దారితనంతో వ్యవహరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారంజిల్లా కలెక్టర్ కాన్ఫరెస్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి , ఉమారాణి గార్లతో ప్రజావాణి నిర్వహించారు. ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 133 లురాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి ఆలస్యంగా వచ్చిన అధికారులను మందలిస్తూ, జిల్లా అధికారులు సమయపాలన పాటించాలని , ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు జవాబుదారీతనం తో వ్యవహరించాలని అన్నారు. మండలాల స్పెషల్ ఆఫీసర్స్ ప్రతిరోజు ఫీల్ విజిటింగ్ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతి నివేదికలు ఎప్పటికప్పుడు గూగుల్ స్ప్రెడ్ షీట్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సంక్షేమ శాఖల పాఠశాలలు , హాస్టల్స్ లో నాణ్యమైన విద్య అందించుటతో పాటు చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ సూచించారు. రెడ్ క్రాస్ సొసైటీలో మెంబర్షిప్ చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఈ సొసైటీ ద్వారా ఏదైనా ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు రెడ్ క్రాస్ సొసైటీ ఎంతో ఉపయోగదాయకంగా ఉంటుందని ప్రస్తుతం జిల్లాలో 416 మెంబర్ షిప్స్ మాత్రమే ఉన్నాయని తెలిపారు. జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీలుగా రెండు విధాల మెంబర్ షిప్ చేయాలని, అందులో 6 వ తరగతి నుండి 11 వ తరగతి వరకు జే ఆర్ సి, డిగ్రీ నుంచి వై ఆర్ సి మెంబర్ షిప్ చేయించాలని కలెక్టర్ సూచించారు. దీనికి నోడల్ ఆఫీసర్ గా డిసిఓ నీరజ వ్యవహరిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం ఆధ్వర్యంలోజిల్లాలో చేనేత లక్ష్మి పథకాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ ఈ స్కీమ్ లో భాగమైనట్లయితే చేనేత వస్త్ర పరిశ్రమను అభివృద్ధికి తోడ్పాటు అందించిన వాళ్లమవుతామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ ,డిపిఓ కల్పన ,డిసివో నీరజ , కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీకాంత్ రెడ్డి, టెస్కో డిఎమ్ఓ బొట్టు వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు ప్రజలు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితోనే సంపూర్ణత అభియాన్ అవార్డు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 04 మేజర్ న్యూస్: సమిష్టి కృషితోనే సంపూర్ణ తా అభియాన్ లో రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సంపూర్ణతా అవార్డు సాధించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను శాలువా, మెమెంటో తో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ ఎంపిక చేసిన మహా ముత్తారం, పలిమెల మండలాలను యాస్పి రేషన్ బ్లాకులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆయా మండలాల్లో విద్యా, వైద్యం, వ్యవసాయ, పోషణ రంగాలలో గణనీయమైన పురోగతి సాధనతో మన జిల్లాకు అవార్డు





లభించిందని తెలిపారు. ఇది మన జిల్లాకు లభించిన గొప్ప గౌరవమని, ఇదే స్ఫూర్తితో సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అతిథి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రసంగ పాఠం తయారు చేయాలని డిపిఆర్వో ను ఆదేశించారు. ఇందుకు గాను అన్ని శాఖల అధికారులు 5వ తేది వరకు ప్రగతి నివేదికలు ఇవ్వాలని వారం రోజుల ముందుగానే సమాచారం ఇవ్వడం జరిగిందని మంగళవారం వరకు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేగొండలో కలెక్టర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**ప్రభుత్వ వైద్య సేవలు, ఎరువుల సరఫరాపై సమీక్ష**

**రికార్డుల నిర్వహణ, రోగులకు అందుతున్న వైద్య సేవలపై పరిశీలన**

**ఎరువుల సరఫరాలో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచనలు**

**రైతుల కోసం అందుబాటులో 2136 యూరియా బస్తాలు**

**విధుల్లో అలసత్వం, ఎరువుల పంపిణీలో అక్రమాలు ఉపేక్షించబోమని హెచ్చరిక**

రేగొండ, ఆగస్టు 04, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం రేగొండ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మొదటగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అందుతున్న వైద్య సేవలు, పారిశుధ్య పరిస్థితులు,





మందుల లభ్యత, సిబ్బంది హాజరు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో ల్యాబ్, ఔట్ పేషెంట్ విభాగం, వార్డులు, మందుల నిల్వ స్టోర్లను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, వైద్య సేవల నాణ్యతపై సిబ్బందిని ప్రశ్నించారు. సమయపాలన పాటించాల్సిన అవసరం ఉందని, మందుల లభ్యత నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజల నమ్మకానికి నిలయాలుగా మారాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విధుల్లో అలసత్వం ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ రాహుల్ శర్మ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి స్వయంగా మాట్లాడి, అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్శనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉప సంచాలకుడు నాగరాజు, ఇన్చార్జ్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి, స్థానిక వైద్యాధికారి హిమబిందు, తహసీల్దార్ శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

**ఎరువుల దుకాణంలో ఆకస్మిక తనిఖీ - స్టాక్ పరిశీలన**

రేగొండ పర్యటనలో భాగంగా కలెక్టర్ రాహుల్ శర్మ, ప్రాథమిక సహకార



వ్యవసాయ పరపతి సంఘానికి చెందిన ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, బోర్డు, నిల్వలు, కొనుగోలు రసీదులు తదితర పత్రాలను పరిశీలించారు. సరఫరా, పంపిణీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పంటల దశలను బట్టి యూరియా సరఫరా జరుగుతుందని, రేగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రస్తుతం 2136 బస్తాల యూరియా అందుబాటులో ఉందని వెల్లడించారు. పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నవారితో పాటు, ఆధార్ ఆధారంగా పాసుపుస్తకాలు లేని రైతులకు కూడా ఎరువులు అందించాలన్నారు. ఎరువుల సరఫరాలో పారదర్శకత పాటిస్తూ, రోజూ స్టాక్ బోర్డు అప్డేట్ చేయాలని, పంపిణీలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో భూపాలపల్లి సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎన్. రమేష్, తహసీల్దార్ శ్వేత, వ్యవసాయ విస్తరణ అధికారులు గోవర్ధన్, మాళవిక, సంఘం సీఈవో జగన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వండి

**జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**బల్దియా ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం**

**వివిధ విభాగాలకు సంబంధించి 109 దరఖాస్తుల స్వీకరణ**

వరంగల్ టౌన్, ఆగస్టు 04, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి వినతుల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) సందర్భంగా బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్





చాహత్ బాజ్ పాయ్ ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అట్టి సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరిస్తూ వినతులు పెండింగ్ లో ఉండకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్ రవీందర్ రాడేకర్ వెటర్నరీ వైద్యులు డా. గోపాల్ రావు, హెచ్ ఓ లు రమేష్ ,లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# విపత్తు నిర్వహణ స్పెషల్ సిఎస్‌ను కలిసిన జిల్లా కలెక్టర్

**ఎన్ఐటిలో పూలమొక్క అందజేత**



వరంగల్, ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ను సోమవారం హన్మకొండ లోని ఎన్ ఐ టి అతిథి గృహంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద మర్యాద పూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. మాన్ సూన్ అప్రమత్తత చర్య ల నేపథ్యం లో బల్దియా పరిధి లో చేపడుతున్న విధానాలను పరిశీలించడానికి నగరానికి చేరుకున్న విపత్తు నిర్వహణ స్పెషల్ సి ఎస్ ను కలెక్టర్ కలిశారు. అనంతరం బల్దియా ప్రధాన కార్యాలయం లో మాన్ సూన్ అప్రమత్తత పై వివిధ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో స్పెషల్ సి ఎస్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.

సూర్య



# రాబోయే రెండు నెలలు జాగ్రత్తగా ఉండాలి

## అంటువ్యాధుల నియంత్రణపై దృష్టిసారించాలి

### రాష్ట్ర ఎయిడ్స్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్,జిల్లా సీజనల్ వ్యాధుల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్లు

### కలెక్టరేట్ లో అధికారులతో సమీక్ష

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 04 మేజర్ న్యూస్:అంటు వ్యాధుల నియంత్రణలో రానున్న రెండు నెలలు అత్యంత కీలకమని, వైద్య ఆరోగ్య శాఖ పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్, ఉమ్మడి వరంగల్ జిల్లా సీజనల్ వ్యాధుల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి సీనియర్ ఐఏఎస్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో సీజనల్ వ్యాధులు నియంత్రణపై జిల్లా కలెక్టర్




రాహుల్ శర్మ తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలో క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్త నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వ్యాధిసోకిన వ్యక్తులకు వెంటనే వైద్య సేవలు అందించడమే కాక, ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 200 మెడికల్ క్యాంపులు నిర్వహించామని, జ్వరం ప్రబలిన ప్రాంతాల్లో ఇంటింటి జ్వర సర్వేలు నిర్వహించి పకడ్బందీగా నియంత్రణ చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగామలేరియా, డెంగీ నమోదైన కేసుల వివరాలను మండలాల వారిగా అడిగి తెలుసుకున్నారు. 2023 వరదల సమయంలో ప్రజలు, పశువులు ప్రాణాలు కోల్పోయారని, ఇండ్లు కూడా దెబ్బ తిన్నాయని ఈ జిల్లాలో కలెక్టర్ గా విధులు నిర్వహించానని గుర్తు చేసుకున్నారు. విపత్తులు సమయంలో యంత్రాంగం సమర్ధతతో విధులు నిర్వహించిందని, కష్ట కాలంలో ఉన్న ప్రజలకు విశేషమైన సేవలు అందించారని గుర్తుచేస్తూ, అంటువ్యాధులు ప్రబల కుండా వైద్య సిబ్బంది చేసిన సేవలను ప్రశంసించారు.ఈ కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముండటంతో పారిశుధ్యంపై అధిక దృష్టి పెట్టాలని, మురుగునీరు నిలిచే ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి జరుగకుండా బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ వంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని సూచించారు. ప్రాణాంతక వ్యాధుల నుండి ప్రజలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు.వైద్య సేవలకు జిల్లాలో ఎలాంటి మందుల కొరత లేదని స్పష్టంచేశారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో తనిఖీ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ల పనితీరు, టి హబ్ పరిశీలించామని తెలిపారు. ప్రజలు వైద్య సేవలకు క్యూ లైన్లో ఉన్నారని, రద్దీ లేకుండా ఓపి సేవలు సత్వరమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహదేవపూర్, కాటారం ఆసుపత్రులను పరిశీలించానని, పారిశుధ్యం మెరుగ్గా నిర్వహించాలని అధికారులను ఆదేశించారుఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండి వైద్య సేవల్లో జిల్లాను నిలపాలని స్పష్టం చేశారు.బొప్పారం గ్రామంలో బాలిక డెంగీ వ్యాధికి గురైన కోలుకున్న సమాచారం తెలుసుకున్న ప్రాజెక్టు డైరెక్టర్ గ్రామంలో పర్యటించి అందించిన వైద్య సేవలను బాలికను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సేవలు బాగా అందించారని, తనను ప్రాణాంతక వ్యాధి నుండి




రక్షించారని బాలిక తెలుపగా వైద్య సిబ్బందిని అభినందించారుజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను అభినందించిన రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు మీ జిల్లాకు యంగ్ అండ్ డైనమిక్ కలెక్టర్ ఉన్నారని, తాను విద్యా, వైద్య రంగాలకు అత్యంత. ప్రాధాన్యతనిస్తూ ఎపుడు చూసిన క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంటారని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అంటు వ్యాధులు నియంత్రణకు తీసుకున్న.ముందస్తు చర్యలు వివరించారు. వైద్య సేవలకు వచ్చే ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేసి వ్యాధి నియంత్రణ చర్యలు చేపట్టామని తెలిపారు. గత సంవత్సరం అంటు వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో ఈ సంవత్సరం ముందస్తుగా వైద్య క్యాంపులు నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని వివరించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ఉప సంచాలకులు నాగరాజు, ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కల లక్ష్య సాధనకు కృషిచేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య: వన మహోత్సవంలో మొక్కల లక్ష్య సాధనకు కృషిచేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అందుకు అధికారులు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు లో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్ష నిర్వహించారు. 2025-26 వార్షిక సంవత్సరానికి సంబంధించి ఆయా శాఖల వారీగా వన మహోత్సవంలో నాటాల్సిన మొక్కల లక్ష్యాలు, సాధించిన ప్రగతి పై సమీక్షించి, జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ2025 సంవత్సరానికి వన మహోత్సవం లో భాగంగా జిల్లా లక్ష్యం 31 లక్షల 4 వేల 272 కాగా ఇప్పటివరకు 10 లక్షల 87 వేల 11 మొక్కలు నాటి 9 లక్షల 8 వేల 272 మొక్కలకు జియో ట్యాగింగ్ చేసినట్లు, నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేస్తూ వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 5 లక్షల 61 వేల 115 మొక్కలు ఇంటింటికి పంపిణీ చేసినట్టు తెలిపారు. ఆయా శాఖల వారీగా మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. సంక్షేమ హాస్టల్ పరిధిలో కిచెన్ షెడ్ మొక్కలు, అశోక, బోగేన్విలియన్, ఉసిరి, కరివేప, గోరింటాకు, కదంబ చెట్లు, ముఖ్యంగా అవకాడో తదితర పండ్ల మొక్కలు, వేప, రాల చెట్టు,జమ, సీతాఫలం,మామిడి తదితర చెట్లను నాటాలని పేర్కొన్నారు. మహా నగరపాలక సంస్థ, పురపాలికల ఆధ్వర్యంలో కూడా లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని ఆదేశించారు. తదుపరి నిర్వహించే సమావేశానికి కేటాయించిన లక్ష్యాలను ఆయా శాఖలు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జి డీఎఫ్ఓ కృష్ణమాచారి, డిఆర్ఓ విజయలక్ష్మి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, డి సి ఓ నీరజ, డి డబ్ల్యు ఓ రాజమణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కొర్కిశాల కస్తూర్బా గాంధీ లో ఫుడ్ పాయిజన్

మొదటి పేజీ తరువాయి..

సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని పలువురు విద్యార్థులు శ్రీవిద్య, లక్ష్మి, అలేఖ్య, నాగ ప్రసన్న చిత్ర, సింధు, హర్షిని, నందిని, వర్షిత, నాగ హర్షిత, హారిక లు తెలిపారు. బాలికలు చెప్పినట్లు భోజ



నములో నాణ్యమైన భోజనం పెడితే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని విలపించుకుంటూ తెలిపారు. కాగా అస్వస్థకు గురైన 20 మంది విద్యార్థులను చిట్యాల సివిల్ దవాఖానలో 11 మంది మొగుళ్ళపల్లి పి హెచ్ సి లో చికిత్స పొందుతున్నారు. ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు విషయం తెలియగానే భూపాలపల్లి శాసన సభ్యులు హుటాహుటిన సోమవారం మండల కేంద్రంలో ని చిట్యాల సామాజిక ఆస్పత్రికి వచ్చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికలను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఎమ్మెల్యే కోరారు. ఫుడ్ పాయిజన్ బాధ్యులపై కఠిన చర్యలు, ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్, కస్తూర్బా గాంధీ గురుకులంలో విద్యార్థులకు టిఫిన్ లో పురుగులు రావడం విద్యా ర్థులు అస్వస్థకు గురికావడానికి



సంబంధించిన వివరాలను సేకరించి బాధ్యులైన వారిని విచారణ జరిపి చర్యలు తీసుకుంటా మని ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులు, వంట మనుషులపై తగిన చర్యలు తప్పవన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విద్యార్థుల, తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్, చిట్యాల మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ రఫీ, కాంగ్రెస్ నాయకులు, మొకిరాల మధు వంశీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### వైద్య ఆరోగ్యశాఖ నోడల్ అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి

మహదేవపూర్ ఆగస్టు 4 మేజర్ న్యూస్ సూర్య: సీజనల్ గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు సరైన అవగాహన కల్పించడంతోపాటు వైద్య ఆరోగ్యశాఖ సమస్త సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని వైద్యారోగ్య శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యవేక్షణ అధికారి, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి ప్రధాన ఆసుపత్రిని, మహాదేవపూర్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రంను, ఐసిటిసి కేంద్రంను క్షేత్రస్థాయిలో పర్యటించారు. మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి, ఐపీ కేసుల సంఖ్య ఎంత ఉందని, ఎలాంటి వ్యాధి బారిన పడిన ప్రజలు వైద్యం కోసం వస్తున్నారని వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మహాదేవపూర్ ఐసిటిసిని సందర్శించి, రికార్డులను పరిశీలించారు.





ఆన్ లైన్ నమోదు ప్రక్రియను, హెచ్ఐవి బాధితులకు అందుతున్న ఏ ఆర్ టీ మందులు మొదలగు వివరాలను ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్ ను టీజీ సాక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఇన్ పేషెంట్ వార్డును తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య చికిత్సలను, కేస్ షీట్లను తెప్పించుకొని రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, ఇంచార్జ్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, మహాదేవపూర్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్ విద్యావతి, ఆర్ ఎం ఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డ్యూటీ డాక్టర్ సుకన్య, ములుగు దిశా సిపిఎం జ్యోతి, సిఎస్ఓ సారయ్య, ఐ సి టి సి కౌన్సిలర్ గాదె రమేష్, హెడ్ నర్సింగ్ ఆఫీసర్లు వినయ్ కుమారి, బాలమని, ఎల్ టి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు

### మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్

### సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్



తొర్రూర్ ఆగస్టు 4 మేజర్ న్యూస్ (సూర్య): ముత్యాలమ్మ బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు సోమవారం అంబేద్కర్ నగర్లోని ముత్యాలమ్మ టెంపుల్ దగ్గర సి ఐ గణేష్ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వరరావు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బోనాల పండగ ధార్మిక ఉత్సవాలకు మణిహారం మాతృ శక్తికి అంకితమైన ఈ బోనాల ఉత్సవం నగరానికి ఆధ్యాత్మిక వెలుగు నింపుతుందని అని అన్నారు. తొర్రూర్ భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని శానిటేషన్. త్రాగునీరు. విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాట్లలో ఇప్పటికే మున్సిపల్ సిబ్బంది నిమగ్నమయ్యారని అని అన్నారు. కావున భక్తులు తీసుకువచ్చే బోనాలు అమ్మవారికి సమర్పించి ఆనందంగా పండగను జరుపుకోవాలని కోరారు. సీఐ గణేష్ మాట్లాడుతూ బుధవారం జరిగే బోనాల పండుగ తొర్రూరు పట్టణ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఇది కేవలం భక్తి భావన మాత్రమే కాదని ఒక కుటుంబ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే సందర్భం అని అన్నారు. పోతరాజుల ఆటలు డప్పులు నృత్యాలు మతపరమైన ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తాయని కావున తొర్రూరు పట్టణ ప్రజలు టెంపుల్ కి వెళ్లేదారిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు సహకరించాలని టెంపుల్ మొత్తం సీసీ కెమెరా సర్వే లైన్స్ లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్ మున్సిపల్ మాజీ చైర్మన్ రామచంద్రయ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ మచ్చ సురేష్ కాంగ్రెస్ నాయకులు దొంగరీ శంకర్. బిజ్జాల అనిల్. మనోహర్. కుశాల్ అశోక్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ లో వినతులను పరిశీలించి పరిష్కరించాలి

### ఇంచార్జి జిల్లా కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్ట్.04, మేజర్ న్యూస్ (సూర్య): గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో , రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్బంగా కొత్తగూడెం మండలం ఓటాయి (రెన్యా తండ) కు చెందిన మాలోత్ సంగీత ఇందిరమ్మ ఇల్లు సర్వే లో తమకు ఇల్లు మంజూరు కాలేదని సర్వే చేయించి తమకు ఇల్లు మంజూరు చేయగలరని కోరారు.నెల్లికుదురు మండలం రావిరాల కు చెందిన గుండె వెంకన్న తను వికాలంగుడనని చార్జింగ్ సైకిల్ ఇప్పించగలరని కోరారు.గార్ల మండలం బాలాజీ తండా లో గల భూమి తనకు పసుపు కుంకుమల కింద ఇతర వ్యక్తుల నుండి కొనుగోలు చేసి ఇచ్చిన భూమిని సాగు చేసుకుంటుండగా కొందరు వ్యక్తులు తమకు తెలియకుండా ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టా చేయించుకున్నారని ఇప్పుడు తమను వ్యవసాయం చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని ధరావత్ సుశీల కోరారు.గార్ల మండలం బుద్దారం తండ గ్రామానికి చెందిన భూక్య రాందాస్ 2020 సం.లో సీతారామ ప్రాజెక్ట్ కింద తమ భూములు కోల్పోయి ఇంతవరకు డబ్బులు రాలేదని, తమ చుట్టు ప్రక్కల రైతులకు అందరికి డబ్బులు వచ్చాయని తమకు రావాల్సిన డబ్బులను ప్రభుత్వ నుండి ఇప్పించాలని కోరారు.గార్ల మండలం మర్రిగూడానికి చెందిన బానోత్



నవీన్ నాయక్ తమ తండ్రి ఆరోగ్య పరిస్థితి సరిగా లేనపుడు కొందరు వ్యక్తులు తమ తండ్రి పేరున ఉన్న భూమిని అక్రమంగా పట్టా పాసు పుస్తకాన్ని పొందారని అట్టి పాసు పుస్తకాన్ని రద్దు పరచి తమకు న్యాయం చేయాలని అన్నారు. ఈ సందర్బంగా సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబంధించి 130 దరఖాస్తులను సత్వర చర్యలకై సంబందిత అధికారులను ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో జెడ్.పి. సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఎ మదుసూదన రాజు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.డి.గ్రౌండ్ వాటర్ సురేష్, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఇంచార్జి డి.బ్ల్యు.ఓ శిరీష, బి.సి, ఎస్.సి,మైనారిటీ అభివృద్ధి అధికారులు నరసింహస్వామి, శ్రీనివాస రావు పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, పరిశ్రమల అధికారి శ్రీ మన్నారాయణ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల ఎల్.డి.ఎం. రాజేశ్వర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, భూ భారతి జిల్లా కో.ఆర్డినేటర్ సురేష్, పలు మండలాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్ అభ్యర్థన మేరకే పోలీసు సిబ్బందిని పంపించాం

### కూల్చివేత విషయంలో తమకు సంబంధం లేదు

### భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్




భూపాలపల్లి టౌన్ ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య: గత నెల 28న భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ మంజూరు నగర్ లో సిసి రోడ్డు నిర్మాణం కోసం అడ్డుగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించడానికి పోలీసు బందోబస్తు కావాలని వ్రాతపూర్వకంగా కోరగా ,పోలీసు సిబ్బందిని పంపడం జరిగిందని భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్ కూల్చివేత విషయంలో ఎవరి నుండి ఎటువంటి ఒత్తిళ్లు లేవని కేవలం విధి నిర్వహణలో భాగంగా మున్సిపల్ కమిషనర్ అభ్యర్థన మేరకు మాత్రమే పోలీసు సిబ్బందిని పంపడం జరిగిందని ఈ విషయంలో అక్కడ సీసీ రోడ్డు వేసే ప్రదేశం ప్రైవేటు స్థలమా లేక పబ్లిక్ స్థలమా అనే విషయాన్ని మున్సిపాలిటీ అధికారులే నిర్ణయిస్తారని భూపాలపల్లి సిఐ ఈ సందర్భంగా తెలిపారు.

# వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 4 (మేజర్ న్యూస్): ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ వైద్యాధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి పరిసరాలను, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ, ఇన్పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్లో రక్త పరీక్షల పరికరాలు, శస్త్రచికిత్స గదులను పరిశీలించి వైద్యాధికారులు, రోగులకు అందిస్తున్న బోజన సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో అందిస్తున్న వైద్యసేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని వివరించారు. ఆసుపత్రి రోజుకు ఎంత మంది ప్రజలు వైద్య సేవలకు వస్తున్నారని, రోజుకు ఎంతమంది వైద్యసేవలకు వస్తున్నారని అడుగగా 150 నుండి 200 మంది వరకు వస్తున్నారని ఓపి.సేవలు పెంచాలని వైద్యులను ఆదేశించారు. వైద్య సేవలకు ఎలాంటి వ్యాధితో బాధపడే వారు వస్తున్నారని వైద్యాదికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని అన్ని సమయాలలో వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. 24 గంటల పాటు సేవలు అందుబాటులో



ఉండాలని, తప్పనిసరి వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు. అలాగే పాము, కుక్క కాటు వంటి ప్రమాదాల నివారణకు అవసరమైన మందులు, వ్యాక్సిన్ అన్నివేళల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.








## ప్రజావాణి కార్యక్రమానికి 181 అర్జీలు



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 04, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 181అర్జీలను ప్రజలు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీలపై కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అప్పటికప్పుడే జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే. నారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ సూర్య ప్రతినిధి , ఆగస్టు 03 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను వరంగల్ ఎన్ఐటి వద్ద హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ కు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందించి స్వాగతం పలికారు.

# గ్రీవెన్స్ దరఖాస్తు లను సత్వరమే పరిష్కరించాలి

## జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య: గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రజావాణి





కార్యక్రమంలో ప్రజల నుండి పలు విజ్ఞాపన లు, ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరిగతిన సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాము: సిపిఎం

### రోడ్ల నిర్మాణానికి వంద కోట్లు కేటాయించాలి

### 6 జరిగే మండల బంద్ కు ప్రజల సహకరించాలి

### వెంకటాపురం, రామచంద్రాపురం

### ఆలుబాక ఎదిర కేంద్రాలలో సిపిఎం శ్రేణులు రాస్తారోకోలు

వెంకటాపురంనూగూరు 4 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ధ్వంసం అయిన రోడ్ల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి అన్నారు సోమవారం నాడు మండల కేంద్రంలో జరిగిన రాస్తారోకో కార్యక్రమాన్ని పాల్గొని ప్రసంగించారు ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో గత రెండు సంవత్సరాలుగా ఇసుక లారీల వల్ల రోడ్లు పూరి స్థాయిలో ధ్వంసం అయినవని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడాలని డిమాండ్ చేశారు రోడ్ల నిర్మాణాన్ని ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణలో నాణ్యత నాణ్యమైన రోడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు రాళ్లవాగు బ్రిడ్జితోపాటు, కుక్క తోర్రె, బ్రిడ్జి కూడా కోలడానికి సిద్ధంగా ఉందని పై రెండు బ్రిడ్జిలను వెంటనే కొత్త బ్రిడ్జిల నిర్మించాలని నిర్మించాలని అయినా డిమాండ్ చేశారు రోడ్లకు నిధులు వచ్చేంతవరకు





సిపిఎం పార్టీ ఆందోళన పోరాటాలను కొనసాగిస్తుందని పేర్కొన్నారు బిఆర్ ఎస్ కాంగ్రెస్ ఈ రోడ్ల విధ్వంసనానికి కారణమని విమర్శించారు ఇసుక ద్వారా వచ్చే ఆదాయం మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శించారు ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ ఈనెల 6 తేదీన జరిగే మండల బంద్ ను జయప్రదం చేయాలని మండలంలోని రామచంద్రాపురం, ఆలుబాక, ఎదిర,లతో పాటు మండల కేంద్రంలో కూడా పార్టీ శ్రేణులు రాస్తారోకో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తమ ఆదాయం కోసం ఇసుక ర్యాంప్ లకు అనుమతులు ఇచ్చి, ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా చేసిందని ఆరోపించారు ఇప్పుడున్న కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి నెలలు గడుస్తున్న ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఆదాయమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆరోపించారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు దశల వారి పోరాటం చేస్తున్నామని ఇకనైనా ప్రభుత్వ స్పందించాలని డిమాండ్ చేశారు మండలంలో యాకన్న గూడెం వరకు బస్సు సౌకర్యం కల్పించడంలో ఆర్టీసీ అధికారులు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు 40 గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆరు న జరిగే బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు, గిరిజన, దళిత సంఘాలు, బీసీ సంఘాలు



సహకరించాలని, అలాగే వ్యాపారస్తులు ఉద్యోగులు, విద్యార్థులు ప్రజలు సంపూర్ణ బంద్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమాలలో జిల్లా నాయకులు కుమ్మరి శీను వంక రాములు, మండల నాయకులు పి శ్రీను, పి రాంబాబు, కే వెంకటేశ్వర్లు, ఈ శీను, ఎస్ రంగయ్య, పి కృష్ణ, టీ నాగేశ్వరరావు, చిట్టెం ఆదినారాయణ కే మాణిక్యం, జి ప్రసాదు, ఎస్ దేవి, నిర్మల, బి సాంబి, ముత్తేసు రమణయ్య, సమ్మయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.



# అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రాసన కార్యక్రమం



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 04,మేజర్ న్యూస్(సూర్య): ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు పోషణ అభియాన్ లో సీబీఈ ఈవెంట్ లో బాగంగా సీడీపీవో ఆదేశాల మేరకు స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రం లోని బాలిక ల ఉన్నత పాఠశాల ఆవరణలో గల 2 వ అంగన్వాడీ అలాగే 9 వ అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహిం చారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో కొమురయ్య పాల్గొని పిల్లలకు అన్న ప్రాసనచేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు శ్రేష్ట మైనవని అన్నారు.7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలలకు అంగన్వాడీ కేంద్రాలలో అందించే బాలామృతాన్ని ఉగ్గు లాగా తినిపించాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రుబినా, సూపర్వైజ ర్సునంద, ఎంపీ హెచ్ వో పి.భవాని,కె. ప్రేమలత,ఎంపిపిఎస్ స్కూల్ హెచ్ ఎం.ప్రణీత, అంగన్వాడీ టీచర్లు మారేడుపాక రాణి,గాదె సునీత,అంగన్వాడీ హెల్పర్స్ వి.సునీత,సీ హెచ్. రాజేశ్వరి,గర్భిణీలు, తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

### జి పి కార్మికుడు మడకం విజయ్ కుటుంబాన్ని పరామర్శించిన సీఐటీయూ నాయకులు

### గ్రామపంచాయతీ కార్మికుడు మడకం విజయ్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి

వెంకటాపురం నూగూరు ఆగస్టు 4 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంమర్రిగూడెం గ్రామపంచాయతీ కి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు మడకం విజయ్ ఆగస్టు 1న విద్యుత్ షాక్ తో దుర్మరణం చెందాడని ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. విజయ్ కుటుంబ సభ్యులను సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుడు మడకం విజయ్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ఆ కుటుంబంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు చనిపోతే ప్రభుత్వ అధికారులు కనీసం వారి కుటుంబాలను పరామర్శించకపోవడం దారుణమైన చర్య అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు ప్రమాదాలకు గురై పిట్టల్లా రాలిపోతున్న కూడా ప్రభుత్వం కార్మికుల కోసం ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదని అన్నారు. వారి కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం



ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బలుగూరు సారయ్య అనే గ్రామపంచాయతీ కార్మికుడు విధుల్లో ఉండగా లారీ యాక్సిడెంట్లో చనిపోతే ఆ కుటుంబానికి ఇంతవరకు ఏ ఒక్క సహాయం కూడా ప్రభుత్వం చేయలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల రక్షణ కోసం తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎనమల్ల రంజిత్ కుమార్, తాటి శ్రీనివాస్, రాగం సంతోష్, గుండమల్ల మధుబాబు, శాంతమూర్తి, ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.




# నాయి బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షునికి సన్మానం

భూపాలపల్లి టౌన్ ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య: నాయి బ్రాహ్మణ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా కురిమిళ్ల శ్రీనివాస్ ఇటీవల ఎన్నిక కాగా ఈ సందర్భంగా ఆదివారం స్థానిక ఎల్ బి నగర్, రెడ్డి కాలనీ, సుభాష్ కాలనీవాసులు, మిత్రులు శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టాలని ఈ సందర్భంగా వారు తమ ఆకాంక్షను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనం సతీష్ పటేల్, జల్ది రమేష్, తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, నాగేందర్, బండ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# డేంజర్ జోన్ ఇండ్లు సేకరించి సురక్షిత ప్రాంతాలకు తరలించండి

### ఇండ్లు సేకరించకుంటే రీలే దీక్షలు చేపడుతాం

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కు నిర్వాసితుల వినతి

మల్హార్, ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల లోని టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 1 కు 500 మీటర్ల డేంజర్ జోన్ లో ఉన్న ఇండ్లను సేకరించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సోమవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు తాడిచర్ల భూ నిర్వాసితులు తాండ్ర మల్లేష్, కేసారపు నరేష్ లు ప్రజావాణి లో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. జెన్కో యాజమాన్యం తమ సారవంతమైన భూములను 2008 లో పిఎన్ చేసి తమ భూములతో పాటు ఓసిపి డేంజర్ జోన్ లో అప్పుడు ఉన్న 1080 గృహాలు సేకరిస్తామని ఇండ్లకు నంబర్లు వేసి 2013 లో తమ భూములను సేకరించి కేవలం 49 ఇండ్లను మాత్రమే సేకరించారని తెలిపారు. గత ఎనిమిదేళ్ళుగా తమ ఇండ్లకు పరిహారం ఇవ్వకుండా టిఎస్ జెన్కో అధికారులు మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిదేళ్ళుగా ఓసిపి నుంచి వెలువడే దుమ్ము ధూళి, వివిధ విషవాయు వలతో అనేక ఆరోగ్య సమస్యలకు గురై రోగాల బారిన పడుతున్నామని తెలిపారు. 2022 లో ఇట్టి ఇండ్లను సేకరించేందుకు టిఎస్ జెన్కో అధికారులు మరోసారి ఇండ్లను సర్వే చేసి సుమారు 2500 ఇండ్లకు నంబర్లు వేసి ప్రిలిమినరి నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. 2008 లో నంబర్లు వేసినప్పుడు కేవలం 1080ఉన్న గృహాలు దాదాపు 15 ఏళ్లుగా కాలయాపన చేయడం మూలంగా కుటుంబాలు వృద్ధి చెందడంతో పిల్లలు పెళ్లిల్లు చేసుకుని కుటుంబ పోషణలో భాగంగా వేరే ఇండ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. దాని వలన 40 శాతం ఇండ్లు పెరగడంతో మరో పదిహేను వందల ఇండ్లు పెరిగినట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తమ తాడిచర్ల లోని స్థానికంగా ఉన్న వారి ఇండ్లను సేకరించి




డేంజర్ జోన్ నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో డేంజర్ జోన్ ప్రజలతో పెద్ద ఎత్తున సెప్టెంబర్ నుండి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక రీలే నిరహర దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

# రామానుజ పురం గ్రామంలో హెల్త్ క్యాంప్

వెంకటాపురంనూగూరు ఆగస్టు 4 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురం మండలం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గలరామానుజ పురం గ్రామా లో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా4 గురు జ్వర పీడితులకు రక్త పరీక్ష చేశారు, మలేరియా లేదు, 40 మంది కి సాధారణ వ్యాధులకు మందులు అందజేశారు. ఇంటి, ఇంటి సర్వే చేస్తూ.జ్వరం వచ్చిన కేసులు పరీక్ష చేస్తూ చూడడం జరిగింది అనంతరం పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని, దోమ తెరలు తప్పని సరిగా కట్టుకోవాలని,కాచి చల్లార్చిన నీళ్లు త్రాగాలి అనివైద్య సిబ్బంది అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమం లోడి.పి.ఎం.ఓ సత్య నారాయణ, హెచ్.ఈ.ఓ కోటి రెడ్డి,హెల్త్ అసిస్టెంట్లు కృష్ణ కుమారి, లక్ష్మి, రాంబాబు, ఆశా వర్కర్లు వీర భద్రమ్మ, రజనీ, గంగా భవాని తదితరులు పాల్గొనడం జరిగింది









## సమ్మయ్య మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు

### టి యు డబ్ల్యూ జే (ఐ జేయు )రాష్ట్ర నాయకులు గడిపల్లి మధు

తాడ్వాయి ఆగస్టు 04మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ కు చెందిన నవ తెలంగాణ పాత్రికేయుడు తమ్మళ్ళ సమ్మయ్య మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు అని సోమవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర, జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టు సంఘ నాయకులు గాడిపల్లి మధు,ఎమ్డీ షఫీ అహ్మద్, చిదురాల వాసుదేవ్, గంపల శివకుమార్ లు. సమ్మయ్య గుండెపోటుతో మరణించడం పాత్రికేయ రంగానికి తీరని లోటని,వృత్తికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుని ఘన నివాళ్ళుర్పించారు.సమ్మయ్య కుటుంబానికి సంఘం తోడుంటుందని కుటుంబ సభ్యులకు మనోధైర్యానిచ్చారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణా ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ దయాసాగర్, ములుగు జిల్లా డీపీఆర్వో ఎమ్డీ రఫీక్, జర్నలిస్టులు ఇర్సవడ్ల బిక్షపతి, జూపాక కృష్ణ,సంజీవ్, దామోదర్,లక్ష్మణ్, రమేష్, సారయ్య, పురుషోత్తం,శ్రీకాంత్ రెడ్డి, ప్రతాప్, నర్సింగరావు,సంపత్, దేవెంధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శిశువు ఎదుగుదలలో తల్లిపాలే కీలకం

### డబ్బాపాలతో ఆనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం



వర్ధన్నపేట ఆగస్టు 04 (మేజర్ న్యూస్ సూర్య): శిశువు ఎదుగుదలలో తల్లిపాలే కీలకమని డబ్బాపాలతో అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఐసిడిఎస్ వర్ధన్నపేట క్లస్టర్ సూపర్వైజర్ లలిత అన్నారు. సోమవారం వర్ధన్నపేట మున్సిపలిటిలోని అంగన్వాడి టీచర్లు అందరూ కలిసి 3వ డివిజన్ అంగన్వాడి సెంటర్-6 లో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాలపై అవగహన, చిన్న పిల్లలకు అన్నప్రసన, అక్షడా అభ్యసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్ సూపర్వైజర్ లలితకుమారి హాజరై తల్లిపాల ప్రముఖ్యతను మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఏడాది ఆగస్టు మొదల వారంలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. సమగ్ర శిశు అభివృద్ధి సేవ సంస్థ (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల్లో వారం రోజులు పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి గర్భిణులు, బాలిం కు వివరిస్తున్నట్లు తెలిపారు. తల్లిపాలపై ఉన్న అపోహాలను పోగొట్టి తల్లిపాల విశిష్టతను తెలిపేందుకే తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం పుట్టిన గంటలో 41శాతం మంది పిల్ల మాత్రమే తల్లిపాలు ఇస్తున్నారని బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండటానికి కావాల్సిన అన్ని రకాల పోషక విలువలు తల్లిపాలలో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ప్రతికంతం బాగ్యలక్ష్మి, పద్మ, ఎం ట్టే చంద్రమ్మ, కొండేటి ప్రేమలత, జలగం రేణుక, కవిత, రాజేశ్వరి, ఏఎన్ఎంలు అరుణ, కొండేటి అనిత, ఆశ వర్కర్లు గడ్డం అరుణ, కొండేటి భాగ్య, కలకోట అనసూర్య, ఆయాలు, గర్భిణిలు, బాలింతలు, తదితరు-పాల్గొన్నారు.

# విద్యార్థినీలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలి



### బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్

### మౌలిక వసతులపై కృషి

### బాలికలతో కలిసి సహపంక్తి భోజనం

చిట్యాల, ఆగస్టు 4 మేజర్ న్యూస్: విద్యార్థినిలలో ఆత్మవిశ్వాసం పెంపొందించుటకు ఉపాధ్యాయులు పాటుపడాలని, వసతుల కల్పనకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహాన్ని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడిన అనంతరం బాలికలతో సహపంక్తి భోజనం చేశారు. భోజనం అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పాఠశాలలోని వసతి, విద్యా ప్రమాణాలు, బోధన, వంట నిల్వ వంటి అంశాలపై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను ప్రతి విద్యార్థి వినియోగించుకొని విద్యలో రాణిస్తూ ఎదగాలని సూచించారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, విద్యార్థులను పట్టించుకోలేదన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేనీ వారు ఇప్పుడు హాస్టల్స్ సందర్శించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పాఠశాలలో వసతులు, మౌలిక



సదుపాయాలపై స్పందించిన ఆయన, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. భవిష్యత్లో ఇలాంటి పాఠశాలల పరిరక్షణపై మరింత శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట హాస్టల్ ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొకిరాల మధు వంశీకృష్ణ, చిలుకల రాయకోమురు, దొడ్డి కిష్టయ్య, అనిల్, గంగాధరి రవీందర్ ,అల్లం రాజు, బుర్ర లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిఎం శ్రీ నిధులను పక్కదారి పట్టిస్తున్నారు

### భూపాలపల్లిలో ఎమ్మెల్యేలు మారినా తీరు మారలేదు

### తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి

### గణపురం మోడల్ స్కూల్ సందర్శన

### పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన కీర్తి రెడ్డి



గణపురం రూరల్ ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య: పి ఎం శ్రీ నిధులను పక్కదారి పట్టిస్తున్నారని భూపాలపల్లిలో ఎమ్మెల్యేలు మారినా తీరు మారలేదని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. సోమవారం బిజెపి నాయకులతో కలిసి ఆమె మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో గత, ప్రస్తుత ఎమ్మెల్యేల తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే రమణా రెడ్డి హయాంలోలక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన బాత్రూం లాంటి మౌలిక వసతులు కేవలం కొన్ని సంవత్సరాలకే కూలిపోవడం – నాసిరకం పనులకు నిదర్శనమని ప్రజాధనం వృధా చేయడం, పనులపై ఎటువంటి నాణ్యత నియంత్రణ లేకపోవడం రమణా రెడ్డి పాలనలోనే స్పష్టంగా కనిపించిందని అన్నారు.కమీషన్ కోసం కట్టించిన పనులునే ఈరోజు మళ్లీ పునరుద్ధరణ పేరుతో పీఎం శ్రీ పతకం కింద 14,50,000 లక్షల నిధులు కేటాయించడం జరిగిందని కాని మోడల్ పాఠశాలలో ల్యాబ్ ఏర్పాటు కోసం ఆ నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేను మంజూరు చేయించానని శిలాఫలకాలపై వారి ఫోటో లు వేసుకునే దుస్థితికి దారితీశాయని విమర్శించారు. ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హయాంలో పునర్నిర్మాణ పనులకు కేంద్రం మంజూరు చేసిన పీఎం శ్రీ పథకం నిధులు ఖర్చు చేస్తూ, ప్రజల్లో కేంద్రం పేరును పూర్తిగా దాచేస్తూ, తమ ఫొటోలు, పేర్లు మాత్రమే ముందుకు తెస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు.'సొమ్మొకరిది.సోకు ఒకరిదని ప్రచారం' అంటూ కీర్తి రెడ్డి ఎద్దేవా చేశారు పీఎం శ్రీ పథకం కింద మోడల్ పాఠశాల లో చదువుకునే విద్యార్థిని విద్యార్థిని విద్యార్థులకు సంవత్సరానికి నేరుగా 2300 అందజేయడం జరుగుతుందని అన్నారు. సిద్ధిపేట మాదిరిగానే ఇక్కడ కూడా కేంద్ర పథకాలపై రాష్ట్ర నాయకులు పబ్లిసిటీ చేసుకుంటున్నారని విమర్శించారు. మోడల్ స్కూల్ ఆవరణలో మొక్కలను నాటి మాజీ ప్రధాని అటల్ బీహారి వాజుపాయి మ పేరు నామకరణం చేసారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ఏడునుతుల నిశిదర్ రెడ్డి మొక్కను నాటి ఆ మొక్కకి భారతీయ జనతా పార్టీ మొట్టమొదటి పార్లమెంట్ సభ్యులు చందుపట్ల జంగారెడ్డి పేరు నామకరణం చేశారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య బీజేవైఎంరాష్ట్ర కళాశాల విభాగం కన్వీనర్ మంద మహేష్ మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్ పున్నమ్ చందర్ మల్లన్న రాణి మేకల సమ్మయ్య,గుండా సంపత్ మండల ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి గౌడ్ కుక్కముడి రమేష్ బూత్ అధ్యక్షులు పెండ్యాల శ్రీకాంత్ భూక్య హరిలాల్ సైండ్ల తిరుపతి దూడపాక సతీష్ రేపాక సంతోష్ దేవనూరు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ నమూనా ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 04,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నమూనా ఇంటిని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నమూనా ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకుండా లబ్ధిదారులను ప్రోత్సహించాలని, అలాగే ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లింపులు జరిగే విధంగా చూసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో డిఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ హౌసింగ్ డిఈ చంద్రశేఖరరావు, ఏఈ అఖిల, మండలాధ్యక్షుడు





జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య,మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి,పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం,చింత ఎల్లయ్య,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, మాజీ ఎంపీటీసీలు గన్ను నర్సింహులు,గుర్రం రాజు,పురుమాని రజాక్ యాదవ్,జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,బెలిదే వెంకన్న,బూర్ల శంకర్,పోలేపెల్లి రంజిత్ రెడ్డి,మంద రాజేందర్,గాదె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పరిపాలనలోనే ప్రజలు సుభిక్షం

**గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం**

**తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి**

**మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా**

**కోట గుళ్ళలో ప్రత్యేక పూజలు**

**మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం**



గణపురం,రూరల్ ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య:ప్రధాని మోడీ పరిపాలనలోనే దేశ ప్రజలు సుభిక్షంగా ఉన్నారని గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా సోమవారం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం మండల కేంద్రంలోని కాలనీలో మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా (ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు) కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు నవీన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి హాజరయ్యారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి డోర్ స్టిక్కర్ అంటిస్తూ ప్రజలను చైతన్యం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూఇంటింటికీ బీజేపీ ప్రతి ఇంటికీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు' అనే కార్యక్రమం గ్రామ స్థాయిలో బీజేపీ బలాన్ని పెంపొందించేందుకు తీసుకున్న ఒక కార్యాచరణ అని. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం, బీజేపీ పాలన విశేషాలను తెలియజేయడం ద్వారా ప్రజల్లో పార్టీపై నమ్మకం పెరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని. మోడీ గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఎన్నో ప్రజానుకూల పథకాలను ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య బీజేవైఎంరాష్ట్ర కళాశాల విభాగం కన్వీనర్ మంద మహేష్ మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్ పున్నమ్ చందర్ మల్లన్న రాణి మేకల సమ్మయ్య,గుండా సంపత్ మండల ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి గౌడ్ కుక్కముడి రమేష్ బూత్ అధ్యక్షులు పెండ్యాల శ్రీకాంత్ భూక్య హరిలాల్ సైండ్ల తిరుపతి దూడపాక సతీష్ రేపాక సంతోష్ దేవనూరు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టద్దు




గీసుగొండ ఆగస్ట్ 04 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామాల్లో నూతంగా ఇల్లు నిర్మించుకుంటే గ్రామ పంచాయితీ నుండి అనుమతి పొందాలని పంచాయితి కార్యదర్శి సునిత అన్నారు.మండలములోని మచ్చాపూర్ గ్రామము లో అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టిన స్వరూపకు సోమవారం గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి నోటీస్ అందచేశారు.పంచాయితి రాజ్ చట్టం ప్రకారం 144 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామ ప్రధాన కూడలి లో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేశారు.సిబ్బంది యం.డి రఫీ, శ్రీనివాస్,ముత్తయ్య పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని

**మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 04,మేజర్ న్యూస్(సూర్య):పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వైద్యం అందించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి వైద్యులకు సూచించారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో డాక్టర్ సింగపురం సింధూర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన సింధూర హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు ముఖ్య అతిథిగా హాజరై హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ సింధూర మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ, సిజేరియన్, ట్యూబెక్టమీ, హెర్నియా, అపెండెక్టమీ, అందాశయ తిత్తు,హిస్టరెక్టమీ,హైడ్రో సెల్, లాపరోస్కోప్ పరిక్షలతో పాటు ఆపరేషన్లు నిర్వహించ బడుతాయని తెలిపారు.అదేవిధంగా తేలు కాటు, పాము కాటు పాయిజన్స్ కేసులు చూడబడునని,వెంటి లెటర్,స్కానింగ్ సదుపాయం కలదని తెలిపారు.ప్రతి గురువారం ఉచిత పరీక్షలు ఉంటాయని ఈ విధంగా రెండు నెలలు ఉచిత పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.సుధాకర్,డా.దామోదరచారి,డా.శంకర్ నాయక్ ,డా.హిమ వర్శిని వాసం,డా.దొంతుల శ్రీప్రియ,దుసినాల ప్రశాంత్, సింగపురం జగన్,కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,జీడీ రమేష్,అయోధ్య తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కెనాల్ సందర్శన

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు04,మేజర్ న్యూస్(సూర్య):స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించి గోదారి జలాలతోజనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామ పరిధిలోని చెరువులు, కుంటలు నింపాలని స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుంచి పాలకుర్తి, చెన్నూర్ , నవాబు రిజర్వాయర్లు సాగు నీరు కెనాల్ కు అనుసంధానంగా నిర్మించిన ఎల్3,ఎల్4 పిల్ల కెనాల్ ద్వారా 12 చెరువులు కుంటలు నింపాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ డిమాండ్ చేశారు. ఇరిగేషన్ అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కై గ్రావిటీ ప్రకారం పనిచేయకుండా అసంపూర్తిగా వదిలేసిన కాలువలను సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం మండల కార్యదర్శి లింగబోయిన కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను లిఫ్టింగ్ చేసి స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబుపేట రిజర్వాయర్ సాగునీరు తరలించడం కోసం ఏర్పాటుచేసిన ప్రధాన కెనాల్ నుండి చెరువులు నింపడం కోసం రైతులకు సాగునీరు అందించడం కోసం ఏర్పాటుచేసిన ఎల్3,ఎల్4 పిల్ల కాలువలను సుమారు గత పది సంవత్సరాలు క్రితం గ్రావిటీ ప్రకారం నిర్మాణం చేయకుండా తూతూ మంత్రంగా పూర్తిస్థాయిలో ఇరిగేషన్ అధికారులు కాంట్రాక్టర్ లు సుమారు 15 కిలోమీటర్ల పొడుగు నిర్మించడం వలన నీరు రైతులకు అందక తీవ్రంగా ఇబ్బందులు పడుతూ నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రధాన కాలువలకు గేటు నిర్మాణం చేయకపోవడం వలన ఎల్3,ఎల్4 గ్రావిటీ నీరు పోవడం లేదని కాబట్టి తక్షణమే గేట్ల నిర్మాణం చేపట్టి ఇప్పగూడెం సముద్రాల రంగరాయగూడం కోమటి గూడెం గూడూరు అనేక గ్రామాలకు సాగునీరు అందించాలని కోరారు. లేనియెడల భవిష్యత్తులో డీఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటియు, మండల కన్వీనర్ కోడెపాక యాకయ్య, ఇప్పగూడెం గ్రామ అధ్యక్ష కార్యదర్శులు పిట్టల శ్రీను, మంద మొగిలి, కత్తుల లింగన్న, ఎల్లయ్య ,రాజు,కె.అశోక్, కె,సంపత్ లెంకల పెళ్లి అశోక్ ,యాదగిరి ,అశోక్, ఎం.రమేష్,న్యాయం వెంకటరెడ్డి,తోడంగల మల్లయ్య, బక్క అశోక్, కే. రాజు,గొడిశాల సతీష్,మేడిద బుచ్చిరెడ్డి, మల్లయ్య, మంద రాజు,వంగపండ్ల సోమయ్య,యాకుబ్ పాషా,మునిగెల సోమేశ్వర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్గత ఆడిట్ తోనే సమైక్య సంఘాల్లో పారదర్శకత



వర్ధన్నపేట ఆగస్టు 4 మేజర్ న్యూస్ సూర్య:- గ్రామ, మండల సమైక్య సంఘాల్లో జరిగే లావాదేవీల్లో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా

**ఆడిట్ తో అవకతవకలకు చెక్కు పెట్టవచ్చు!**

**వర్ధన్నపేట ఏపిఎం రాచకొండ రమణాచారి**

అంతర్గత ఆడిట్ తో చెక్ పెట్టవచ్చునని వర్ధన్నపేట నూతన ఏపిఎం రాచకొండ రమణాచారి సూచించారు సోమవారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో గ్రామైక్య సంఘాల వివోఏలకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయుటకు వివో ఏలు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సెర్ప్ సీబీఓ ఆడిటర్ వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివో అంతర్గత ఆడిట్ లను సీసీ లతో కలిసి ఏపీఎం రమణాచారి పరిశీలించారు. ఈ సమీక్షా సమావేశంలో మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు సీసీలు గోలి కొమరయ్య స్వామి రమేష్ అనిల్ ఆడిటర్ వెంకట్ మండలంలోని వివిధ గ్రామాల వివోఏలు పద్మ జ్యోతి కవిత సరిత శోభ హైమ దయాకర్ సుమన్ స్రవంతి కవిత మంజుల తదితరులు పాల్గొన్నారు.

### ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ధర్నాకు

# ఉపాధ్యాయులు తరలిరావాలి..

**విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ మూడు దశల్లో పోరాటాన్ని ఎంచుకున్న కమిటీ...**

**టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపు..**



**కేసముద్రం, ఆగస్టు 4:** విద్యారంగంలో పేరుకుపోయిన అనేక విద్యారంగ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో ఈనెల 5న, నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రోసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపు నిచ్చారు. కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కరపత్రాలను టి పి టి ఎఫ్ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించాలని, పిఆర్సీ అమలు చేయాలని,డిఏలు ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయడం లాంటి అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరిం చడం లేదని, సత్వరమే పరిష్కరించాలని సంఘాలు ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా గాని ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు. ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించినప్పుడే సమస్య పరిష్కారం కోరుతూ సంఘాలు చివరి అస్త్రంగా ధర్నాలు నిర్వహిస్తాయని,ఆ సమయంలో మన ఉపాధ్యాయ బలం చూపించుకోలేకపోతే ఈ సమస్యలు ఎన్నటికీ కూడా పరిష్కరించ బడవని సూచించారు. సంఘాలు నిర్వహించే ధర్నాలను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తుం దని, ఇంటెలిజెన్స్ ద్వారా సమాచారాన్ని తీసుకుం టుందని వివరించారు. ధర్నాలలో అధిక సంఖ్యలో ఉపాధ్యా యులు పాల్గొంటే సమస్యల తీవ్రతను గుర్తించి మన సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరిస్తాయని, ఒకవేళ ధర్నాలు విజయవంతం కాకుంటే ప్రభుత్వం మన సమస్యలను పట్టించు కోదని ,ఎన్నటికీ పరిష్కరింపబడవని ఆయన ఉపాధ్యా యులకు సూచించారు.మన కోసం మనం చేసే ఈ పోరాటంలో అందరూ తప్పక పాల్గొనాల్సిం దేనని అది మన గురుతర బాధ్యత అని ఉపాధ్యా యులకు సూచించారు. ప్రభుత్వం కూడా ఇంకా మొండిగా వ్యవహరి చొద్దని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి వాటిని తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా సురేందర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, సభ్యులు అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు వెలమల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తహసీల్దార్ ఆడెపు అండాలు జన్మదిన వేడుకలు



**దేవరుప్పుల ఆగస్టు 04 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల తహసీల్దార్ ఆడెపు అండాలు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అండాలును శాలువాతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇనుముల నాగరాజు మాట్లాడుతూ తహసీల్దార్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని వేడుకుంటూ ఇలాంటి జన్మదిన వేడుకలు భవిష్యత్తులో ఎన్నో మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు ఏఎస్ఓ మనోజ్ కుమార్ సర్వేయర్ అరుణ జ్యోతి జూనియర్ అసిస్టెంట్లు భాగ్యలక్ష్మి వెంకటేష్ నరేందర్ రికార్డు అసిస్టెంట్లు మహేందర్ మంజుల కార్యాలయ సిబ్బంది యువజన నాయకుడు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి

**భీమదేవరపల్లి, ఆగస్టు 04 (మేజర్ న్యూస్ సూర్య):**



ప్రమాదవశాత్తు చెరువు నీటిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వంగర గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామానికి చెందిన మర్రి ఓదెలు (49) తన కుటుంబ సభ్యులకు చెందిన పిండ ప్రధానం కోసం ఆదివారం గ్రామంలోని ఊర చెరువు వద్దకు కుటుంబంతో కలిసి వెళ్లాడు. ఈ క్రమంలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. రాత్రి అయినా ఓదేలు ఇంటికి రాకపోయేసరికి సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు చెరువు వద్దకు వెళ్లి గాలించారు. అప్పటికే ఓదేలు మృతి చెంది, నీటిపై తేలుతూ కనిపించాడు. స్థానికులు మృతదేహాన్ని వెలుపలికి తీసి, పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి భార్య మర్రి రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దివ్య తెలిపారు.

### రైతు ఫిర్యాదుతో ఫర్టిలైజర్ షాపు తనిఖీ చేసిన

# వ్యవసాయ అధికారి గంగా జమున

**శాయంపేట, ఆగస్టు 4, మేజర్ న్యూస్ సూర్య :** మండలంలోని సూరంపేట గ్రామానికి చెందిన రైతు చంద రమేష్ గట్ల కానిపర్తి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువుల దుకాణంపై మండలంలోని వ్యవసాయ అధికారి గంగా జమున కు ఫిర్యాదు చేయగా శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపును సోమవారం లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ కె విశ్వేశ్వర్ మరియు సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ ఎండి ఇస్మాయిల్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి గంగా జమున వివరాల ప్రకారం జులై 31 తేదీన సూరంపేట గ్రామానికి చెందిన రైతు చంద రమేష్ గట్లకానిపర్తి లోని శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ మరియు పెస్టి సెన్స్ షాపు నందు పావు లీటర్ కెపాసిటీ కలిగిన నాలుగు పురుగుమందు బాటిల్లను మరియు జులై 25 వ తారీకున మూడు బాటిల్లు, జులై 29న ఒక బాటిల్ కొనుగోలు చేసాడని, కొనుగోలు చేసిన పురుగుమందు బాటిల్లను రైతుకు ఉన్న 3.17 ఎకరాల పత్తిపట్టపై పురుగు నివారణ కోసం పిచికారి చేయడానికి మందులు కొలిచి పంపులు పోస్తూ ఉండగా 250 మిల్లీలీటర్లు ఉండాల్సిన మందు 150 మిల్లీలీటర్లు ఉన్నట్లుగా గుర్తించినాడని తెలిపారు. దీనిపై రైతు చందా రమేష్ ఫిర్యాదు చేయగా షాపులు తనిఖీ చేసి షాపులో ఉన్నటువంటి 23 బాటిల్ల యొక్క అమ్మకాలను నిలిపివేస్తూ నోటీస్ ఇచ్చామని తెలిపారు. అనంతరం లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ కి సమాచారం అందించి లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ కి విశ్వేశ్వర్, సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ ఎండి ఇస్మాయిల్ లతో కలిసి ప్రొసీజర్ ప్రకారం బాటిళ్లలో ఎంత మందు ఉంది అని తెలుసుకోవడం జరిగిందన్నారు. రైతు ఇచ్చిన ఫిర్యాదు లో పొందుపరిచినట్టుగా 149 మిల్లి లీటర్లు లేదా 150 మిల్లీలీటర్లుగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ట్రై కం అగ్రి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన రన్ అవుట్ అనే పేరు కలిగిన 23 బాటిల్లను సీజ్ చేసి డీలర్ పైన మరియు కంపెనీ పైన కేసు నమోదు చేయనున్నట్లు మెట్రోలజీ ఆఫీసర్ విశ్వేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రైతులకు సూచన చేస్తూ పంట చేళ్లలో చీడపురుగుల నివారణ కోసం రైతులు కొనుగోలు చేసే పురుగు లేదా తెగులు మందు బాటిల్లను కొనుగోలు చేసేటప్పుడు లేబుల్ మీద ఉన్న విధంగా బాటిళ్లలో మందు ఉందా లేదా సరిచూసుకొని తీసుకోవాలన్నారు. ఇలాంటి పొరపాట్లు ఎక్కడైనా రైతులు గమనించినట్లయితే వెంటనే వ్యవసాయ అధికారి ఆయన నాకు తెలియజేయాలని సూచించారు.



### తల్లిపాలతో పిల్లలలోరోగ నిరోధక శక్తి పెరుగుతుంది

**నెల్లికుదురుఆగస్టు4మేజర్ న్యూస్(సూర్య)** పుట్టిన ప్రతి బిడ్డకుమొదటి ఆరు మాసాలు తల్లిపాలు శ్రేయస్కరమనిఅంగన్వాడి టీచర్లు అన్నారు.ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలలో భాగంగాసోమవారం మండల కేంద్రం లోని అంగన్వాడి సెంటర్లోఅంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలోతల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూతల్లిపాలతో చిన్నారులలోరోగ నిరోధక శక్తి పెరుగుతుందనిఅన్నారు.ఈ కార్యక్రమ ంలో అంగన్వాడి టీచర్లు కే పద్మ,ఎం విజయ,ఏం పద్మ, మాధవి,జ్యోతితదితరులు పాల్గొన్నారు.



# విస్తృతంగా పీఆర్టీయు టీఎస్ సభ్యత నమోదు...



**కేసముద్రం, ఆగస్టు 4:**
పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల శ్రీధర్,బీరం జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎంపియు పిఎస్ బేరువాడ,ఎంపీపీఎస్ చెరువుముందు తండా, మర్రి తండా,గోప్య తండా, జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పరపల్లి,ఎంపీపీఎస్ ఉప్పరపల్లి,ఎంపీ యుపిఎస్ అర్పనపల్లి, ఎంపీపీఎస్ కాట్రపల్లి, జడ్.పి.హెచ్.ఎస్ కాట్రపల్లి, ఎంపీపీఎస్ ఇంటికన్నె, జడ్.పి.హెచ్.ఎస్ ఇంటికన్నె, ఎంపీపీఎస్ చంద్రుతండ, ఎంపీ యుపిఎస్ వెంకటగిరి, ఎంపీపీఎస్ ఎన్టీఆర్ నగర్, ఎంపీపీఎస్ కేసముద్రం విలేజ్, జడ్.పి.హెచ్.ఎస్ కేసముద్రం విలేజ్, ఎంపీపీ ఎస్ బ్రహ్మంగారి తండ పాఠశాలల్లో పీఆర్టియు టిఎస్ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ అధ్యక్షులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ ఉపాధ్యాయ సంక్షేమం కోసం సంఘం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఉపాధ్యాయుల కి పీజీహెచ్ఎం,ఎస్ఏ, పీఎస్ హెచ్ఎం ప్రమోషన్లు ఇప్పించే విధంగా పి ఆర్ టి యు టి ఎస్ కృషి చేసిందని, ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పిలుపు మేరకు సీపీఎస్ రద్దు కొరకై సెప్టెంబర్ 1 న ఇందిరా పార్క్, హైదరాబాద్ వద్ద జరిగే పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి ఉపాధ్యాయ లోకం తరలి రావాలని సంఘం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్ పిలుపునిచ్చారు.మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ...గతంలో పి ఆర్ టి యు టి ఎస్ నాయకత్వాన 30 శాతం సాధించుకున్నామని, ప్రస్తుతం పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ వర్గానికి మెరుగైన పిఆర్సి వచ్చేలా, పెండింగ్ డి ఏ లు ,మెడికల్ బిల్లులు త్వరగా మంజూరు అయ్యేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హరినాథ్ మండల అసోసియేట్ అధ్యక్షులు సురేష్, సీనియర్ నాయకులు జనార్దన్,వర్కింగ్ ప్రెసిడెంట్ కపిల్ రెడ్డి, సంఘ సభ్యులు,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలి



**దేవరుప్పుల ఆగస్టు 04 మేజర్ న్యూస్ (సూర్య):**
ప్రతీ విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని రమేష్ కుమార్ బజాజ్ అభిప్రాయపడ్డారు. దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు రాజేందర్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 70 మంది విద్యార్థులకు జనగామ వాస్తవ్యులు రమేష్ కుమార్ బజాజ్ షూస్ పంపిణీ చేశారు. దాత రమేష్ కుమార్ బజాజ్ మాట్లాడుతూ ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని అభినందించారు. ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల మాదిరిగానే షూస్ వేసుకుని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాలనే ఉద్దేశ్యంతోనే షూస్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. అనంతరం పాఠశాల సిబ్బంది పలువురు ప్రముఖులు స్థానిక పెద్దలు రమేష్ కుమార్ బజాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్ కృష్ణ జీవన్ బజాజ్ వినోద్ కుమార్ బజాజ్ ఉపాధ్యాయులు లక్ష్మణ్ జీ రమాదేవి లక్ష్మన్ రావు సుల్తానా బేగం పాఠశాల సిబ్బంది గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానిది అసమర్థ పాలన

**వర్షాభావంతో వ్యవసాయం ఆగమాగం.. ఘనపూర్ నుండి నీరు విడుదల షో పుటప్ మాత్రమే**
**కాలువల ద్వారా వెంటనే చెరువులను నింపి రైతాంగాన్ని ఆదుకోవాలి**
**నియోజకవర్గంలో కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిధులను విడుదల చేయాలి**
**ఉస్మానియా విద్యార్థి జేఏసీ నేత ఇప్ప పృథ్వి రెడ్డి**

**దేవరుప్పుల ఆగస్టు 04 మేజర్ న్యూస్ (సూర్య):**
జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఉస్మానియా విద్యార్థి జేఏసీ నేత ఇప్ప పృథ్వి రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేసారు. వర్షాభావ పరిస్థితుల వలన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోయి బావులు, బోర్లు ఎండిపోయాయని వ్యవసాయ శాఖ కనీసం ప్రత్యామ్నాయ ప్రణాళిక సిద్ధం చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అని విమర్శించారు. గత వారం స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నీరు విడుదల చేసినట్టుగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి షో పుటప్ చేసారని ఇప్పటికీ కాల్వల్లో చుక్క నీరు ప్రవహించడం లేదన్నారు. గత ప్రభుత్వ హాయంలో ఎండాకాలంలో కూడా చెరువులు మత్తళ్లు పోసిన విషయం రైతులు గుర్తు చేసుకుంటున్నారని వెంటనే కాలువల ద్వారా చెరువులు కుంటలను నింపాలని పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. పాలకుర్తి నియోజకవర్గంలో కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిధులను విడుదల కోసం ఎమ్మెల్యే కృషి చేయాలని కరువు పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులచే ప్రత్యామ్నాయ పంట ప్రణాళికను సిద్ధం చేయించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కోరుతున్నానని పృథ్విరెడ్డి అన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**
**ఘనంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ**



**భీమదేవరపల్లి, ఆగస్టు 04(మేజర్ న్యూస్ సూర్య):**
కుల, మత బేధం లేకుండా ప్రతి ఒక్కరూ సమానమేనని దిశా నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దామెరలో రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకాష్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన తోలి రోజుల్లో అంబేద్కర్ గురించి ఎవరికి కూడా అంత అవగాహన కూడా ఉండేది కాదన్నారు. ప్రపంచంలోనే భిన్నంగా భారతదేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అహింసా మార్గంను ఎంచుకొని పరిపాలన వ్యవస్థను మార్చడంతో పాటు సమానత్వం పై ప్రత్యేక శ్రద్ధ చూపించారని అన్నారు. అప్పుడే రాజ్యాంగాన్ని రచించారన్నారు. గ్రామాల్లో కుల,మత అనే బేధాలు లేకుండా అందరూ సమానమే అనే విధానాన్ని తీసుకొచ్చారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలమకంటి దయాకర్, మేకల చేరాలు, ఎల్లన్న, కండె సుధాకర్, మాట్ల వెంకటస్వామి, గొర్రె మహేందర్, తూముల సదానందం, సాతూరి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# వరి కోల్ అంటే అధికారులకు ఎందుకు చిన్నచూపు

**నడి కూడ ఆగస్టు 4 మేజర్ న్యూస్ సూర్య**



నడికుడ మండలంలోని వరికోలు గ్రామంలో పనిచేస్తున్న విద్యుత్ అధికారులను వరి కోల్ నుండి ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడంతో రైతులకు నాణ్యమైన విద్యుత్ వ్యవసాయ భావులకు అందడం లేదని ఇక్కడి నుండి ఇతర ప్రాంతం బదిలీ చేసిన విద్యుత్ అధికారులను తిరిగి నియమించాలని నడికుడ మండల వైస్ ఎంపీపీ చంద కుమార్ స్వామి అధికారులను కోరారు. గత కొన్ని నెల క్రితం లైన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా పనిచేస్తున్న రమేష్, హెల్పర్ గా పనిచేస్తున్న సతీష్ ను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడంతో విద్యుత్ సేవలను పొందేందుకు అంతరాయం కలుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా వరి కోలు నుండి బదిలీ అయిన విద్యుత్ అధికారులను తిరిగి నియమించాలని కోరారు

# కాంగ్రెస్ నాయకుల యొక్క దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్**

**పాలకుర్తి, ఆగస్టు 04 సూర్య**



కాళేశ్వరం ప్రాజెక్టు పై చేస్తున్న కాంగ్రెస్ నాయకుల యొక్క దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు మీద ఈరోజు ఉదయం 11 గంటలకు జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో కాళేశ్వరం ప్రాజెక్టు మీద పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విషయం కారణంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరికీ దిశా నిర్దేశం చేయనున్నారు.కావున ఈ కార్యక్రమానికి పాలకుర్తి మండల నుండి మండల ముఖ్య నాయకులు,సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు,మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు, మహిళలు,యువకులు మరియు సోషల్ మీడియా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

# ఈనెల 7న గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభకు తరలివెళ్లిన బీసీ నేతలు



**హసన్పర్తి, ఆగస్టు 4, మేజర్ న్యూస్ (సూర్య).**

ఈ నెల ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభలో భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్ అన్నారు. సోమవారం బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో సోమవారం హన్మకొండలోని నక్కలగుట్ట హరిత హోటల్ నుండి గోవాకు ఓబీసీలు అధికంగా తరలి వెళు తున్న సందర్భంగా ఆయన జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగస్టు 7న గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభలో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. ఈ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి పదివేల మంది ఓబీసీ ప్రతినిదులు పాల్గొంటారని, అలాగే దేశంలోని అఖిలపక్ష రాజకీయ పార్టీలకు చెందిన బీసీ నేతలు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని, బీసీలపై విధించిన క్రిమిలేయర్ ను రద్దు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు, రిజర్వేషన్లు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్ లపై ఈ మహసభలో ప్రధానంగా చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం ఓబీసీ రిజర్వేషన్లు అమలులోకి వచ్చినటువంటి రోజైన ఆగస్టు 7న జాతీయ ఓబీసీ మహాసభలను దేశంలోని అన్ని రాష్ట్రాలలో నిర్వహిస్తున్నామని, ఈసారి 10వ మహాసభను గోవా రాష్ట్రంలోని డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 7న ఉదయం 10 గంటలనుండి ప్రారంభమయ్యే జాతీయ ఓబీసీ మహాసభలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేయాలని ఉద్యోగులకు ఆయన విజ్ఞప్తి చేశారు. గోవా కు తరలి వెళ్లిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్ల యాదవ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా బాద్యులు భీమగాని యాదగిరి, బోనగాని యాదగిరి, కాసగాని అశోక్, పంజల మధు, అరేగంటి నాగరాజు, వల్లల జగన్, మాధం పద్మజ దేవి, తమ్మేలా శోభరాణి, బూర్గుల ప్రమోద దేవి, జనగాం శ్రీనివాస్ గౌడ్, తెల్ల కిషోర్, సుగుణ, వేముల మహేందర్, జంపాల చంద్రశేఖర్, శ్రీకాంత్, గొట్టె మహేందర్ ఉన్నారు.

# హసన్ పర్తి ఎంపిడిఓ గా పదవి భాద్యతలు స్వీకరించిన చంద్రగిరి రవి

**హసన్పర్తి, ఆగస్టు 4, మేజర్ న్యూస్ (సూర్య).**



హసన్ పర్తి ఎంపిడిఓ గా సోమవారం నూతనంగా పదవి భాద్యతలు స్వీకరించిన చంద్రగిరి రవిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క ఇచ్చి శాలువాతో ఘనంగా ఆత్మీయంగా సన్మానం చేసి స్వాగతం పలుకడం పలికారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపిఓ కట్ల కరుణాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుండ్లపెల్లి వెంకన్న గౌడ్, కారోబార్, బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల సదానందం,జిల్లా జేఏసీ అద్యక్షులు తగరం శివ,పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు మేడ యాదగిరి, ఉపాధ్యక్షులు ప్రభ, ప్రధాన కార్యదర్శి హరిత,కోశాధికారి హేమలత, మండల గౌరవ అధ్యక్షులు రవీందర్, తిరుపతి, తబ్సుం, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**దంతాలపల్లి,ఆగస్టు04 (సూర్య న్యూస్):**




మండలంలోని గున్నెపల్లి గ్రామంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి కవిత ఆదేశానుసారం డాక్టర్ అనూష ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు వారి పని ఒత్తిడిలో కొన్ని మెలకువలు పాటించాలి,తాగే నీరు రాత్రి పూట వేడి చేసి ప్రొద్దున్నే వడగట్టి వాడుకోవడం,,తాజా ఆహార పదార్థాలు తీసుకోవడం,వారంలో రెండు రోజులు మంగళవారం శుక్రవారం రోజు వాడుకునే నీటి నిల్వ పాత్రలను శుభ్రం చేసి ఆరబెట్టుకోవడం,నివాస ప్రాంతాల్లో చుట్టుప్రక్కల నీరు నిలువ లేకుండా చూసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని వ్యాధుల బారిన పడకుండా ఉండేటట్లు ప్రజలకు అవగాహన కల్పించారు. ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో 62 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు .కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ,గ్రామ కార్యదర్శి రమేష్,ఏఎన్ఎం జమున రాణి,ఆశా వర్కర్ వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు పిల్లలకు శ్రేయస్కరం : డా. రుబీనా



**భీమదేవరపల్లి, ఆగస్టు 04(మేజర్ న్యూస్ సూర్య):**

తల్లిపాలు పిల్లలకు శ్రేయస్కరమని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డా. రుబీనా అన్నారు. సోమవారం భీమదేవరపల్లి మండలంలోని వంగర ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రుబీనా మాట్లాడుతూ..పుట్టిన పిల్లలకు ముర్రిపాలు తాగించాలని, కొందరు తల్లులు పిల్లలకు పాలు ఇవ్వకపోవడం వల్ల వారి ఎదుగుదలతో పాటు అనారోగ్యానికి గురవుతున్నారని, తల్లి పాలు ఎంత ఇస్తే పిల్లలు అంత ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాల గూర్చి వివరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితంగా ప్రసవించిన తల్లులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వాణి, నర్సింగ్ ఆఫీసర్స్ విమల, రాధిక, ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్తలు సునీత, కల్పన, పద్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# నీరుకుళ్ళలో తల్లిపాల వారోత్సవాలు

**ఆత్మకూరు ఆగస్టు 04, మేజర్ న్యూస్ (సూర్య):**




ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నీరుకుళ్ళలో నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై సరైన అవగాహన లేకపోవడంతో కుటుంబ పరిస్థితుల కారణంగా తల్లులు తమ పిల్లలకు తల్లిపాలను సక్రమంగా అందించడం లేదు. ఫలితంగా పిల్లలకు సరైన పోషకాలు అందక వ్యాధుల బారిన పడుతున్నారు. గుర్తించిన ప్రభుత్వం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తోంది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల్లో అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓబీసీ రిజర్వేషన్ల కొరకు చలో ఢిల్లీ

**పాలకుర్తి ఆగస్ట్ 04 మేజర్ న్యూస్ (సూర్య)**

ఓబీసీ రిజర్వేషన్ల కొరకు చలో ఢిల్లీ కి ప్రత్యేక రైల్లో పాలకుర్తి మండలానికి చెందిన నాయకులు తరలి వెళ్లారు.అదేవిదంగా అదే రైల్లో ప్రయాణిస్తున్న ఎఐసీసీ నాయకురాలు, టిపిసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని ఓబిసి రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్ కలిశారు. ఢిల్లీకి తరలి వెళ్లిన వారిలో పాలకుర్తి మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ టి. సి శ్రీనివాసన్,రాష్ట్ర కోఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస్,ఏఎంసీ కొడకండ్ల డైరెక్టర్ దేశ గాని నాగరాజు,రాష్ట్ర సేవాదళ్ నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ బొమ్మగాని విక్రమ్ గౌడ్, పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మసురం రవీందర్, పొడిసెట్టి వెంకన్న, జె వెంకటలక్ష్మి, ఐత రాజు, పులి అశోక్, మూసుకు సుధాకర్, తదితర నాయకులు వెళ్లారు.




# తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం

**దేవరుప్పుల ఆగస్టు 04 మేజర్ న్యూస్ (సూర్య):**

తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని ఏఎన్ఎం వసంత అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వసంత పాల్గొని గర్భిణీ స్త్రీలు, బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. శిశువు పుట్టిన వెంటనే ముర్రపాలు పట్టించాలని, తద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహారంపై వారు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.



**హసన్పర్తి, ఆగస్టు 4, మేజర్ న్యూస్ (సూర్య).** ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో సోమవారం హసన్పర్తి మండల పరిధిలోని గంటూరుపల్లె గ్రామంలోనీ అర్హులైన 11 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అందజేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లోకబోయిన జ్యోతి – రాజుకుమార్ గార్ల భూమిపూజ ముగ్గుపోసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులను ఆశీర్వదించి నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. అనంతరం శిధిలావస్థలో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించి నూతన భవనాన్ని మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా గ్రామంలో త్రాగునీరు సమస్య తీర్చడం కోసం బాల వికాస సంస్థ వారితో మాట్లాడి ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజక ీయాలకు అతీతంగా,అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు డివిజన్, గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని కచ్చితంగా జైలుకు పంపిస్తానన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లీస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధంగా ఇసుక పాలసీ తీసుకుని వచ్చి ప్రభుత్వం రవాణా ఖర్చు తో లబ్ధిదారులకు ఇసుక అందించే విధంగా కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా లబ్ధిదారులందరూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని తమ సొంతింటి కలను సహకారం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు లబ్ధిదారులకు సూచించారు. నా వర్ధన్నపేట నియోజకవర్గం దళిత నియోజకవర్గం అని అంతా దళితులు, నిరుపేదలు ఉంటారు అని సీఎం రేవంత్ రెడ్డి, దృష్టికి తీసుకెళ్లగా వారు సుముఖంగా వ్యక్తం చేసి 1000 నుంచి 1500 ఇల్లు ఇచ్చాను అని హామీ ఇచ్చారు అని అన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే సత్వరమే స్పందించి త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెసు సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చాణక్యరెడ్డి, పో రెడ్డి కిషన్ రెడ్డి, మట్ల విష్ణు యాదవ్,మాధవి రెడ్డి మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ విఘ్నేశ్వరుని కమిటీ అధ్యక్షుడిగా చారగొండ్ల శివ

**పాలకుర్తి ఆగస్ట్ 04 మేజర్ న్యూస్ (సూర్య)**



పాలకుర్తి గుడివాడ విఘ్నేశ్వరుడి కమిటీ అధ్యక్షునిగా చారగొండ్ల శివ(రాజా ఉపేందర్) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో గుడివాడ చౌరస్తా పంచ గుళ్ల లో ఏర్పాటుచేసిన సమావేశంలో అధ్యక్షుడిగా చారగొండ్ల శివను, ప్రధాన కార్యదర్శిగా మాదంశెట్టి భాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిదంగా గౌరవ అధ్యక్షునిగా మారం శ్రీనివాస్, చైర్మన్ గా చిదురాల మహేందర్, కన్వీనర్ గా తాళ్ల రామకృష్ణ, కోశాధికారిగా రేపాల అశోక్, అదేవిధంగా కమిటీ ఉపాధ్యక్షులను, కార్యదర్శులను, కో కన్వీనర్లను, సాంస్కృతిక కార్యదర్శులను,ముఖ్య సలహాదారులను, కమిటీ ఆహ్వానిత సభ్యులను,కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన శివ మాట్లాడుతూ ఈనెల 27న జరిగే వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. గుడివాడ విఘ్నేశ్వర కమిటీ విజయవంతంగా 49 సంవత్సరాలు పురస్కరించుకుని 50వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యుల సహకారంతో ఈ సంవత్సరం ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆయన అన్నారు.

# రైతుల కల్పవల్లి పాఖాల సరస్సు

**నర్సంపేట ఆగస్టు 4 మేజర్ (న్యూస్) సూర్య**



పాఖాల సరస్సు అనుబంధ తుంగబంధం మరియు సంగెం కాలువల కింద ఉన్న రైతులు వరినాట్లు వేస్తున్న సందర్భంగా వర్షాలు ఒక్కసారిగా కురవక పోగా! రైతులు పడే ఇబ్బందిని చూసి మన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం కాల్వలకు పూటికతీత కార్యక్రమాన్ని మొదలుపెట్టిన మన ప్రియతమ నాయకులు నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి మరియు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మరియుఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు చేతుల మీదుగా తుంగబంధం కాలువ పూడికతీత పనులు ప్రారంభించినారు. ఈ సందర్భంగా.. ఎడ్ల జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ! రైతులు అందరూ కూడా సంఘటితమై నీటిని వృధా చేయకుండా వాడుకొని కింది వరకు నీటిని అందే విధంగా క్రమ పద్ధతిలో పొలాలను పారించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా మరియు కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కోరే రాములు,కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరే సంపత్ కుమార్ ఐబీ అధికారులు వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

# కొండా శివ సాత్విక్ కు బ్రౌన్ బెల్ట్ కోటాలో గోల్డ్ మెడల్

**తొర్రూర్ ఆగస్టు 04(సూర్య న్యూస్):**




సౌత్ ఇండియా డబ్ల్యూఎఫ్ ఎస్కెఓ ఆధ్వర్యంలో ఈనెల 3వ తారీఖున ఖమ్మం జిల్లాలో జరిగిన అండర్ 12 కరాటే ఛాంపియన్ షిప్ లో స్థానిక శ్రీ నలంద హైస్కూల్ విద్యార్థి కొండ శివసాత్విక్ బ్రౌన్ బెల్ట్ కోట లో గోల్డుమెడల్ సాధించడం పట్ల కోచ్ ఆర్ రాజ్ కుమార్ పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్,డీన్ యాకన్న, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేసారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి ఆగస్టు 4, (సూర్య న్యూస్)**

పాలకుర్తి మండలంలోని దర్దపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వేరుపుల సోమనాదం భార్య ఎల్లమ్మ, బిఆర్ఎస్ యూత్ నాయకుడు నిమ్మల కుమార్ మరియు లక్ష్మీనారాయణ పురం గ్రామంలో బండి పెల్లి నర్సయ్య, గుండెవేని రంజిత్ కుమార్, నూతన గంటి కొమురమ్మ, అయ్యంగారి పెల్లి గ్రామానికి చెందిన కడుదూరి సోమయ్య, గుంటుకల సత్తయ్య తల్లి సత్తెమ్మ అనారోగ్యంతో ఉండగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి, ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అదేవిదంగా పాలకుర్తి సొసైటీ డైరెక్టర్ గూడ రాఘవులు, అయ్యంగారి పెల్లి గ్రామ మాజీ వార్డు సభ్యుడు పొన్నాల సోమేశ్వరరావు నూతన గృహప్రవేశనికి దయాకర్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, మండల నాయకులు జరుపుల బాలునాయక్, వీరమనేని సోమేశ్వర్ రావు, పొన్నాల భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గూడ దామోదర్, కత్తి సైదులు,మహేందర్ నాయక్, సురేష్ నాయక్, వెంకట్ నాయక్, కొల నారాయణ, జిట్టబోయిన కొంరెల్లి, కీర్తి రాజ్ కమల్, తాడేం రవి, పాలకుర్తి రాఘవరావు, నిమ్మల అనిల్, జలగం అంజయ్య, ఘణపురం సురేష్, పొన్నాల కొమురెల్లి, ముస్కు కరుణాకర్, కడుదూరి సంపత్, యశ్వంత్, గుండెవేని శ్రీకాంత్, మల్యాల పరశు రాములు, పోగు వాసుదేవ్, ఆయా గ్రామాల నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు



**తరిగొప్పుల ఆగస్టు 4 మేజర్ న్యూస్ సూర్య**

అప్పుడే పుట్టిన శిశువుకు తల్లిపాలను పట్టించాలని అంగన్వాడి టీచర్లు అన్నారు తరిగొప్పుల మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవంలో భాగంగా వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన నవజాత శిశువుకు ముర్రుపాలు పట్టించాలని సోమవారం రోజున బాలింతలకు అవగాహన కల్పించారు దీనివల్ల పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని డబ్బాపాలు పట్టడం వల్ల ఇమ్యూనిటీ పవర్ తగ్గి రోగాలు అధికంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రంగమ్మ పంచాయతి కార్యదర్శి భాగ్యలక్ష్మి అంగన్వాడీ ఉపాధ్యాయులు సంతోష వనిత అంజమ్మ శారద ఉమా గంగ ఆయాలు గర్భిణీ స్త్రీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లలు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణా చేస్తే క్రిమినల్ కేసులు

**కమలాపూర్ ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య :-**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక రవాణా చేయాలని, కేవలం రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారుల నుండి ట్రాక్టర్ యాజమానులు తీసుకోవాలని సీఐ హరికృష్ణ తెలిపారు. సోమవారం కమలాపూర్ మండలంలోని నేరెళ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ట్రాక్టర్ యాజమాను లతో ఎంపీడీవో గుండె బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశం లో ఎమ్మార్వో సురేష్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక రవాణా చేయాలని అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించి రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే అట్టి ట్రాక్టర్లను సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు టోకెన్లు జారీ చేయడం జరిగిందని ఆ ఇసుక టోకెన్లు ఉన్న ట్రాక్టర్లు మాత్రమే ఇసుక రవాణా చేయాలని, పోలీస్ శాఖ ట్రాక్టర్లను తనిఖీ చేసినట్లయితే ఆ టోకెన్లను చూపించాలని ఎమ్మార్వో సురేష్ ట్రాక్టర్ యాజమాన్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్,ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు పెద్ద చెరువు తూము తెరిచేదెవ్వరూ వరి నాట్లు వేసుకునేదెన్నడు

**ఆత్మకూరు ఆగస్టు 04, మేజర్ న్యూస్ (సూర్య):**

**చెరువు నిండా నీరు ఉన్నా వరి నాట్లు వేసుకోని దీనస్థితి**
**కాలం మించిపోతున్న వరి నాట్లు వేసుకోలేకపోతున్నాం**
**రామప్ప లక్నవరం తటాకంల వంటి దే ఆత్మకూరు పెద్ద చెరువు**
**సకాలంలో అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి ఆత్మకూరు పెద్ద చెరువు తూములు తెరిచి వరి పంట పొలాలకు నీరు ఇవ్వాలని రైతుల వేడుకోలు**
**నాటు వేసుకునే సమయం మించిపోతున్న నీరు ఇవ్వడం లేదు ఏంది?**
**ఆవేదన చెందుతున్న 1250 ఎకరాల రైతులు**



సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆత్మకూరు పెద్ద చెరువు తూము తెరిచేవారు లేక వరినాట్లు వేసుకోలేక రైతులు ఆవేదన చెందుతున్నారు. జూలై మాసంలో పరినాట్లు వేసుకునేది. ఈ సంవత్సరం కాస్త లేట్ అయినది. ఆగస్టు మాసం కూడా వచ్చినది .అయినా పర్వాలేదు వరి నాట్లు వేసుకుందామంటే సంబంధిత అధికారులు సకాలంలో స్పందించడం లేదు .ఆత్మకూరు పెద్ద చెరువు తూములు తెరవడం లేదు. వరి నాట్లు వేసుకోవడానికి నీరు ఇవ్వడం లేదు. రామప్ప లక్నవరం లాంటి తటాకమే ఆత్మకూరు పెద్ద చెరువు .అంతటి ఘనకీర్తి ఉన్న ఆత్మకూరు పెద్ద చెరువు కింద ఈ సంవత్సరం వరినాట్లు వేసుకోలేకపోతున్నాము అని రైతులు ఆవేదన చెందుతున్నారు. చెరువు ఉన్నది .ఈ చెరువు కింద 1250 ఎకరాల రబీ పంట ఖరీఫ్ పంట అనూ సంవత్సరానికి రెండు పంటలు పండే అతి పెద్ద చెరువు. ఆత్మకూరు పెద్ద చెరువు నీటి మేనేజ్మెంట్ అనేది చేసేవారు లేక వరినాట్లు వేసుకోవడం లేదు. అసలు ఆత్మకూరు పెద్ద చెరువు నీటిపారుదల శాఖలో ఉందో లేదో! తెలంగాణలోనే ఉన్నదో !లేదో !ఎవరికైనా తెలుసో !లేదో! సకాలంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్పందించి ఆత్మకూరు పెద్ద చెరువు సాగునీటిని అందించి వరి నాట్లు వేసుకోవడానికి సహకరించాలని రైతులు వేడుకుంటున్నా మన్నారు

# విద్యార్థులకు లయన్స్ క్లబ్ బ్యాగుల పంపిణీ

**నడి కూడ ఆగస్టు 4 మేజర్ న్యూస్ సూర్య**



.కౌకొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం లయన్స్ క్లబ్ హనుమకొండ కనకదుర్గ 320ఎఫ్ వారి ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావులరమేష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ పాఠశాలలకు బడుగు,బలహీనవర్గాలకు చెందిన వారి పిల్లలో వస్తున్నారని వారికి ఇటువంటి ప్రోత్సాహం ద్వారా గుణాత్మకమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని దీనికి సమాజ భాగస్వామ్య అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.ఈసందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులైన డి.సులోచన ఆర్.సి.కార్యదర్శి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఐదు రకాలుగా లయన్స్ క్లబ్ సేవలు కొనసాగుతున్నాయని అదేవిధంగా ప్రభుత్వపాఠశాలల విద్యార్థులకు సేవా కార్యక్రమాలు కొనసాగించడానికి లయన్స్ ముందుంటుందని ప్రతినిధులు వనజ,శశికళ,ఉమాదేవిలు తెలిపారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది ఈకార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ ఉపాధ్యాయుడు మనోహర్,లావణ్య,సాంబరాజు,సర్దార్, మనోరమ,శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ బిల్లు సాధనే లక్ష్యం

**కమలాపూర్ ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య :-**



బీసీ ల 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనడానికి మండలం నుండి మాజీ ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ 6 వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ బీజేపీ ఎంపీ లకు బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉంటే బీసీ బిల్లు పై రాష్ట్రపతి ఆమోదం తెలపడం కోసం కేంద్రం తో మాట్లాడాలన్నారు. పార్లమెంట్ లో వారి గళాన్ని విప్పాలన్నారు. ఈ సందర్భంగా అదే రైలులో ప్రయాణిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ధంకా మోగిస్తుందని తెలిపారు.

## స్నేహం కోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**తరిగొప్పుల ఆగస్టు 4 మేజర్ న్యూస్ సూర్య**

స్నేహితుల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని 2008 -2009 ... 10 వ తరగతి బ్యాచ్ విద్యార్థుల అన్నారు తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన మామిడాల శ్రీలత వాళ్ళ తల్లి మామిడాల శారద ఇటీవల ఆరోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న పదవ తరగతి విద్యార్థులు సోమవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో రాజు జయపాల్ శ్రీను రామకృష్ణ రాజు శ్రీను శ్రీకాంత్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు దోహదం



**దేవరుప్పుల ఆగస్టు 04 మేజర్ న్యూస్ (సూర్య):**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. సోమవారం దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి ధర్మగడ్డతండా నీర్మాల అప్పిరెడ్డిపల్లి కోలుకొండ గ్రామాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదుగులకు ఉపయోగపడతాయన్నారు. చాలా మంది తల్లులు పిల్లలకు తేనె, నీళ్ల వంటివి పడుతుంటారని, అలా చేయడం వల్ల బిడ్డ అనారోగ్యానికి గురవుతారన్నారు. రెండేళ్ల నుంచి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతపై చర్చ జరగాలన్నారు. పిల్లల్లో వ్యాధినిరోధకశక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు. అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. గర్భిణీలు ప్రసవ సమయంలో సిజేరియన్ల వైపు వెళ్లకుండా సాధారణ కానుపు చేయించుకుంటే మంచిదని సూచించారు. ఆయా గ్రామాలలోని గర్భిణీలకు శ్రీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్ జెస్సికా పంచాయితీ కార్యదర్శి వెంకన్న ఏఎన్ఎం సృజన ప్రధానోపాధ్యాయులు కారోబార్ సోమయ్య అంగన్వాడి టీచర్లు రేణుక శ్రీలత మంగ నర్మద లలిత హైమావతి ఆశ వర్కర్లు శారద గర్భవతులు బాలింతలు వారి కుటుంబ సభ్యులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రల్లో ధర్నా

## ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిర్ణయం టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్



**పాలకుర్తి ఆగస్ట్ 04 మేజర్ న్యూస్ (సూర్య)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 మాసములు గడిచినప్పటికీ ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుందని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలు అమలుపరచలేదు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. రిటైర్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలి. ఖాళీగా ఉన్న ఎంఈఓ, డైట్,బీఈడీ కళాశాల అధ్యాపకుల ఖాళీల కు శాశ్వత నియామకాలు చేపట్టాలి. పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి పదోన్నతులు ఇవ్వాలి. పిఆర్సిని వెంటనే అమలుపరచాలి. పెండింగ్ డిఏలను విడుదల చేయాలి. ఏకీకృ సర్వీసు రూల్స్ అమలు చేయాలి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అనేకమార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికీ మంత్రులు, ఆఫీసర్ల కమిటీలు వేసిన సమస్యల పరిష్కారం జరగలేదు. మంత్రివర్గంలో నిర్ణయించిన మేరకు నిధులు విడుదల జరగలేదు, సమస్యలు పరిష్కారం కూడా కాకపోవడంతో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ దశల వారి ఉద్యమం చేయాలని (యూఎస్పిసి) నిర్ణయించింది. మొదటి దశలో మండల తహసిల్దారుల ద్వారా ముఖ్యమంత్రి గారికి మెమోరాండాలు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. అయినప్పటికీ సమస్యల పరిష్కారం జరగలేదు. దీంతో రెండవ దశ పోరాటంలో భాగంగా ఆగస్టు 5న మంగళవారం రోజున జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నాం. కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ప్రభుత్వం ఇప్పటికైనా చోరవచూపి సమస్యలు పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భూ భారతి దరఖాస్తులు త్వరగా పరిష్కరించండి

**దేవరుప్పుల ఆగస్టు 04 మేజర్ న్యూస్ (సూర్య):**




భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై తహసీల్దార్ దృష్టిసారించి వేగవంతంగా పరిష్కరించాలని సోమవారం సిపిఎం (ఐ) మండల పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆడెపు అండాలు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్ మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామాల ప్రజల ద్వారా 2300 దరఖాస్తులలో పురోగతిని పెంచాలని, భూ సమస్యలతో పలు కుటుంబాలు ఆయోమయంలో ఉన్నారని వారికి న్యాయం జరిగే విధంగా రెవెన్యూ శాఖ సహకరించాలని అన్నారు. దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి పార్టీ మండల నాయకులు రెడ్డిరాజుల నారాయణ చింత మైసయ్య గొడిశాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల తోనే సిపిఎస్ రద్దు యూటిఎఫ్

**దోర్నకల్ ఆగస్టు04: మేజర్ న్యూస్ (సూర్య)**

పోరాటాలతోనే సిపిఎస్ రద్దు అవుతుందని జిల్లాకేంద్రంలో జరుగు ధర్నాను విజయవంతం చేయాలని యూటిఎఫ్ దోర్నకల్ మండల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి అబ్దుల్ అజీజ్,,శివ ప్రసాద్ అన్నారు.సోమవారం దోర్నకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ సమగ్రమైన,పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ని పునరుద్ధరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ చేపట్టిన నిరసన ఉద్యమం ఇప్పుడు కీలక దశకు చేరుకుందని కొత్త పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేయాలని ఉపాధ్యాయ సమస్య పరిష్కరించాలనిపెండింగ్ బిల్లులను చెల్లించాలని ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టాలని కోరుతూ మండల కేంద్రాల్లో వినతులు ఇచ్చామని జిల్లా కేంద్రాల్లో నేడుధర్నా కార్యక్రమం, ఈ నెల 23 రాష్ట్రస్థాయి మహా ధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాములు, సాహెబ్అలీ, సోమనబోయిన. శ్రీనివాస్,శంకర్, అమీన్, సీతరాములు, లక్ష్మీప్రసాద్, బుచ్చయ్య, చంద్రశేఖర్, సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

# లకావత్ యాదగిరికి పదవి విరమణ శుభాకాంక్షలు

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**దేవరుప్పుల ఆగస్టు 04 మేజర్ న్యూస్ (సూర్య):**

దేవరుప్పుల మండలంలోని మాదాపురం దుబ్బతండాకు చెందిన ప్రభుత్వ డ్రైవర్ లకావత్ యాదగిరి కాకతీయ యూనివర్సిటీ ఎన్జీవో అసోసియేషన్ ఉద్యోగి కేయూ ఉద్యోగ సంఘం ఉపాధ్యక్షులు మూడు రోజుల క్రితం పదవి విరమణ పొందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం కేయూ అతిథి గృహంలో పదవి విరమణ పొందిన లకావత్ యాదగిరి ని శాలువాతో ఘనంగా సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి, పలువురి మన్ననలు పొంది పదవి విరమణ చేస్తున్న లకావత్ యాదగిరి కి శుభాభినందనలు తెలియజేస్తూ భావి జీవితం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్ మాజీ సర్పంచ్ రాజన్న నాయక్ యువజన నాయకులు వంగ అర్జున్ కేయూ ఉద్యోగ సంఘం నేతలు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గానుగుపహాడ్ చిటకోడూర్ వంతెనలను త్వరితగతిన నిర్మించాలి

## టీజేయు జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్.



**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి. ఆగస్టు 04 ):-** జనగామ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు గానుపహాడ్ చిటకోడూర్ వంతెన సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజున ఎనిమిదవ రోజు సాధన సమితి అధ్యక్షులు యాసారపు కర్ణాకర్ ప్రధాన కార్యదర్శి ఏనుగు సిద్ధులు ఆధ్వర్యంలో ఎనిమిదవ రోజు రిలే నిరాహార దీక్షలు, కొనసాగుతున్నాయి ఈ కార్యక్రమానికి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా కమిటీ మద్దతు తెలుపుతూ, కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బూస రమేష్ యాదవ్ మాట్లాడుతూ జనగామ నుండి హుస్నాబాద్ వెళ్లే రహదారి ఎప్పుడూ రద్దీగా ఉంటుందని ప్రజలు ప్రతి అవసరానికి జిల్లా కేంద్రానికి వచ్చి వెళ్తూ ఉంటారని కరీంనగర్ వెళ్లే ప్రజలు కూడా ఉప్పల్,ఘట్కేసర్ వాసులు దాదాపు ఈ మార్గం నుండే ప్రయాణాలు కొనసాగిస్తూ ఉంటారు నిత్యం సరుకు రవాణా కూడా ఎక్కువ జరుగుతూ ఉంటుంది ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగాయి వంతెన నిర్మాణం శంకుస్థాపన చేసి ఏండ్లు గడుస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు స్పందించడం లేదు దీనివలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని చిటకోడూరు వంతెన కూడా వెంటనే నిర్మాణం చేపట్టాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టి జే యు) డిమాండ్ చేస్తూ దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ ఉమెన్స్ వింగ్స్ చైర్మన్, డాక్టర్ డి నవ్య, శ్రీ లలిత జనగామ హ్యూమన్ రైట్స్ చైర్మన్,బానోత్ అరుణ్ కుమార్ వైస్ చైర్మన్ రమావత్ తిరుపతి, ఆర్టిఐ చైర్మన్ బాల్ దే ఉమాపతి, కన్స్యూమర్ చైర్మన్ బి రాజు, ఏ సతీష్, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్, కోశాధికారి నవీన్ చారి, సహాయ కార్యదర్శి అబ్రోజు, మరియు తదితరులు సంఘీభావం తెలిపారు.

## భూక్యా దేవి తండాలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

**గూడూరు ఆగస్టు 4 మేజర్ న్యూస్ (సూర్య )**



మండలంలోని పొనుగోడు గ్రామ శివారు భూక్య దేవి తండాలో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ తల్లిపాలలో ఉండే పోషకాలను బిడ్డ ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని తల్లి బిడ్డల అనుబంధం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, ఏఎన్ఎం మంజుల అంగన్వాడి టీచర్లు ఎస్ ప్రమీల నాగమణి మంజుల ఆయాభద్రమ గ్రామంలోని తల్లులు బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి మందలించాడని యువకుడి ఆత్మహత్య

**కమలాపూర్ ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య :-**

తండ్రి ఎదైనా పని చేసుకోమని మందలించాడని కుమారుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన కొమిరే నరసింహులు కు ఇద్దరులు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు అయిన కొమిరె రాజు కుమార్ మద్యం మత్తుకు అలవాటు పడి తల్లితండ్రుల మాట వినకుండా కూలీ పనులకు వెళ్లకుండా స్నేహితులతో తిరుగుతుండేవాడని ఎదైనా కూలీ పని చేసుకోమని తల్లితండ్రులు మందలించగా ఆదివారం రోజున మనస్థాపానికి గురైన రాజు కుమార్ గడ్డి మందు తాగాడు. గడ్డిమందు తాగిన విషయం రాజు కుమార్ అదే గ్రామానికి చెందిన బత్తిని రాజు కు ఫోన్ తెలుపగా రాజు కుమార్ గుండేడు శివారులో ఉన్నాడని గుర్తించి తండ్రి నరసింహులు, బత్తినీ రాజు అక్కడకు చేరుకుని 108 సహాయంతో ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 8 గంటలకు మృతి చెందినట్లు గా వైద్యులు తెలిపినట్లు రాజు కుమార్ తండ్రి నరసింహులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

## ఎం జె పి పాఠశాల, కస్తూర్బా గాంధీ హాస్టల్ ను సందర్శించిన పోలీసులు

**శాయంపేట, ఆగస్టు 4, మేజర్ న్యూస్ సూర్య :**



మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే మరియు కస్తూర్బా గాంధీ హాస్టల్లను శాయంపేట సిఐ రంజిత్ రావు మరియు ఎస్సై జె పరమేశ్వర్ తమ సిబ్బందితో కలిసి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లలోని విద్యార్థులకు అందిస్తున్న ఆహారం మరియు హాస్టల్లలోని పరిసరాలను, పరిశుభ్రతలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై అవగాహన కలిగిస్తూ వాటి ద్వారా కలిగే అనర్థాలను సదస్సు ఏర్పాటు చేసి వివరించారు. యువత సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డ్రగ్స్ కి దూరంగా ఉండి వాటి బారిన పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ బాటిల్స్ పంపిణి

**ఆగస్టు 04 గార్ల మేజర్ న్యూస్ (సూర్య)**

హైదరాబాదుకు చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల లో ఆరు నుండి పదవ తరగతి విద్యార్థినిలకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం ఎం సుందర్ కుమార్ అబ్దుల్ ఖాదిర్ ఎం వెంకటేశ్వర రావు టి మంజుల ఎం సురేందర్ రెడ్డి పి వెంకట్ రెడ్డి పి నరసింహస్వామి ఎం మంగయ్య వి లావణ్య ఎం రజిని వి అశ్విని పాల్గొన్నారు.



## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి

**పెద్దవంగర, ఆగస్టు 4, (సూర్య న్యూస్)**



పెద్దవంగర మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాము సత్యనారాయణ తల్లి కమలమ్మ అనారోగ్యంతో మరణించగా ఆమె పార్థివదేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, శ్రీరామ్ సుధీర్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జయపురం శివారు బక్కతండలో వైద్య శిబిరం.



**నర్సింహులపేట ఆగస్టు 4 సూర్య మేజర్ న్యూస్.**

సోమవారం మండలంలోని జయపురం శివారు బక్కతండలో వైద్య శిబిరం 63 మంది బిపి,షుగర్ టెస్టులు ఉచితంగా మందుల పంపిణీ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి వైద్యాధికారి డాక్టర్ కవిత ఆధ్వర్యంలో పల్లె దావకాన జయపురము శివారు బక్కతండ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది ఈ వైద్య శిబిరంలో ఎమ్మెల్ హెచ్ పి వెంకటేశ్వర్లు 63 మందికి బిపి మరియు షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది. వైద్య శిబిరములో హెల్త్ సూపర్వైజర్ బీమా నాయక్, సిస్టర్ విజయ, ఆశా వర్కర్ గణిత పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కేసముద్రం, ఆగస్టు 4:**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ అన్నారు. మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలో సోమవారం ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని,అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, యువత గంజాయి గుడుంబా డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ,సైబర్ నేరాలు బాల్య వివాహాలు మూఢనమ్మకాలు రోడ్డు భద్రత నిబంధనలు పోలీస్ చట్టాల గురించి వివరించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ కాల్ చేసి మీకు లాటరీలు తగిలినాయి మీకు లోన్స్ ఇస్తామని తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు వస్తాయని అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారు కాబట్టి అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని అనుమానం ఉన్నట్లయితే పోలీసువారి డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువకులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదని ఎవరైనా గుట్కాలు గంజాయి అమ్మినచో, వాహన దారులు రోడ్డుపై ప్రయాణం చేసినప్పుడు హెల్మెట్ సీటు బెల్టు ధరించాలని నిబంధ నలను పాటించని వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేష్ పేర్కొన్నారు.